


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 25 ఫిబ్రవరి 2025 13 పేజీలు


# బీఆర్ఎస్ పార్టీ.. మీ అభ్యర్థి ఎవరు...??
# అభ్యర్థి లేని మీరు.. కాంగ్రెస్‌ను ఎలా ఓడిస్తారు...



- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం
- కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీతో కుమ్మక్కు
- బీజేపీని బండకి కొడితేనే తెలంగాణకు నిధులు
- కుల గణన లెక్కలు తప్పని నిరూపించాలని బీజేపీకి సవాల్
- పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీఆర్ఎస్ పార్టీ... మీ అభ్యర్థి ఎవరు..??అభ్యర్థి లేని మీరు..కాంగ్రెస్‌ను ఎలా ఓడిస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ సిఎం కేసీఆర్ ను ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కరీంనగర్ లోని స్థానిక ఎస్సారెఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం ఏర్పాటు చేసిన కరీంనగర్ పట్టభద్రుల సంకల్ప సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు కంచుకోట కరీంనగర్ అని, ఉద్యమాలకు, పోరాటాలకు రాజకీయాలకు చైతన్యం నింపిన గడ్డ కరీంనగర్ అని అన్నారు. 2014 సోనియా గాంధీ కరీంనగర్ గడ్డపై ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన కు కట్టుబడి రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, ఆర్థిక సరళీకృత విధానాన్ని తీసుకువచ్చిన మహనీయుడు పీవీ పుట్టిన గడ్డ కరీంనగర్ అని కొనియాడారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో కల్వకుంట్ల కుటుంబం ఓట్లు (మిగతా 2లో)





# మహా 'జాతర'కు
# రాజన్న క్షేత్రం ముస్తాబు

- రూ.2.39 కోట్లతో భారీ ఏర్పాట్లు పూర్తి జరుగుతున్నాయి
- 1500 మంది పోలీసులు, భారీగా సీసీ కెమెరాలతో బందోబస్తు
- మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు
- తరలిరానున్న లక్షలాది భక్తులు
- స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు



**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో నేటి నుండి మహాశివరాత్రి జాతర ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆలయాధికారులు రూ.2.39 కోట్లతో ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా ఆధ్యాత్మికతకు అద్దం పట్టేలా మహా జాతర వేడుకలను నిర్వహించనున్నారు. దేవాదాయశాఖ, జిల్లా ఉన్నతాధి కారులు జాతరను అత్యంత ప్రతిష్టగా తీసుకుని విజయ వంతం చేయడానికి సిద్ధమయ్యారు. మహా జాతరలో 4 లక్షలమందికి పైగా భక్తులు వస్తారనే అంచనాలతో అంగరంగ వైభవంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేపట్టారు. రాజన్న ఆలయంలో భక్తులకు (మిగతా 2లో)





## మీరు విచారణ చేస్తూ...
# మమ్ముల్ని అరెస్ట్ చేయమంటారా?

- మీరు చీకటి ఒప్పందాలు చేసుకుని మాపై బురద చల్లుతారా?
- దమ్ముంటే బీఆర్ఎస్ స్కాంలన్నీ సీబీఐకి అప్పగించండి
- దోషులందరినీ బొక్కలో వేస్తాం
- సర్వేలన్నీ కాంగ్రెస్ కు 3వ స్థానమేనని తేల్చేశాయి
- అందులో ఓడినా, గెలిచినా పోయేదేమీ లేదంటున్నారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మీరు విచారణ చేస్తూ... మమ్ముల్ని అరెస్ట్ చేయమంటారా? అని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగమంతా పచ్చి అబద్దాలు, అర్ధ సత్యాలతో నిండిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ విడుదల చేసిన (మిగతా 2లో)

# వినియోగంలోకి వచ్చిన మూత్రశాలలు...



ఒంటికి రెంటికి అవస్థలే..!!

- మూత్రశాలలు లేక ఇబ్బందులు
- నిర్మించీ... నిరుపయోగంగా వదిలేశారు..
- మూత్రశాలల తాళాలు తీసేది ఎన్నడో....?

- మూత్రశాలల తాళాలు తీసిన అధికారులు.. 2లో

**సూర్య గంభీరావుపేట**

సూర్య ఎఫెక్ట్



# మహా 'జాతర'కు రాజన్న క్షేత్రం ముస్తాబు

(మొదటి పేజి తరువాయి)

దర్శనాల కోసం ఆలయంలో ఉన్న కిలోమీటర్ల మేర క్యూలైన్లు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఆలయ గోపురాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణం గుడి చెరువు ప్రాంతాల్లో భక్తులకు నీడ కల్పించేందుకు షామియానాలు వేయించారు. అన్ని ప్రభుత్వశాఖల సమన్వయంతో జాతర వేడుకలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. భక్తులకు వైద్యం, శాంతిభద్రతలు, పారిశుద్ధ్యం, తాగునీరు, వసతిగదులు, రవాణా సౌకర్యాలు, దర్శనాలు ఇతర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి చేపట్టారు. జాతరకు వచ్చే భక్తులకు అత్యవసర వైద్యసేవలు అందించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలను అందించనున్నారు. ప్రాథమిక వైద్యచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. తిప్పాపూర్, జగిత్యాల ప్రయాణ ప్రాంగణాలు, నాంపల్లిగుట్ట, అమ్మవారి కాంప్లెక్స్, ఈవో కార్యాలయం, ఆలయ ప్రధానద్వారం, వైద్యశాలలో అత్యవసచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 104, 108 వాహనాలతో పాటు రెండు బైక్ అంబులెన్స్లను ఆలయపరిసరాల్లో అందుబాటులో ఉంచుతున్నారు. రాజన్న ఆలయ యంత్రాంగం ఏడు చోట్ల భక్తులకు సహాయకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. తిప్పాపూర్ బస్టాండ్, వంతెన వద్ద, జగిత్యాల బస్టాండ్, ఆలయం ముందు, ఆలయం ప్రచారశాఖ, పార్కింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల వద్ద సహాయకేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. జాతరకు వచ్చే భక్తులకు వాహనాలు నిలిపేందుకు పలుచోట్ల ఖాళీ స్థలాలను సిద్ధం చేశారు. గుడిచెరువులో 25 ఎకరాల విస్తీర్ణంలో వీఐపీ, సాధారణ భక్తులకు వేర్వేరుగా పార్కింగ్లు ఏర్పాటు చేశారు. జగిత్యాల బస్టాండ్ ప్రాంతంలో, మున్నూరు కాపుసత్రం పక్కన, శాత్రాజుపల్లిరోడ్లులో, వేములవాడ మార్కెట్ యార్డు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బైపాస్ రోడ్డులో పలు స్థలాల్లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు రద్దీగా ఉండే ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడకు ఆర్టీసీ బస్సులను నడిపేందుకు రవాణాశాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధంచేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తుల కోసం జగిత్యాల బస్ స్టాండ్ ప్రాంతం, వేములవాడ ప్రధాన బస్టాండ్ల నుంచి ఆర్టీసీ సేవలను అందించనున్నారు. సికింద్రాబాద్ బస్టాండ్ నుంచి రోజూ ఒక్కబస్సు, జాతర ప్రత్యేకబస్సులు, సాధారణ బస్సులను నడిపిస్తారు. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, బోధన్, కామారెడ్డిల బస్టాండ్ల నుంచి నిర్విరామంగా నడిపించనున్నారు.

**మహాశివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత**

ఈ నెల 25,26,27 తేదీల్లో జరుగు మహాశివరాత్రి జాతర సందర్భంగా పోలీస్ శాఖ తరుపున సుమారు 1500 పోలీస్ అధికారులు, సిబ్బంది తో ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో బందోబస్తు లో ఉంటే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వివిధ శాఖల సమన్వయంతో సుదూర ప్రాంతాల నుండి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో రాజన్న దర్శన అయ్యేలా చర్యలు చేపట్టారు. పట్టణంలో



ప్రధాన కూడళ్ల వద్ద,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉండే అధికారులు ,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.

**మహాశివరాత్రి ప్రత్యేక పూజలు**

25 మంగళవారము ఉ? 5-00 గం? లకు శ్రీ లక్ష్మి గణపతిపూజ, ప్రాతఃకాల పూజరా? 7-00 గంఎలకు రాష్ట్ర ప్రభుత్వం వారిచే శ్రీ స్వామి వారికి పట్టు వస్త్రముల సమర్పణ.రా? 7-30 నిఎలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే శ్రీ స్వామి వారికి పట్టు వస్త్రముల సమర్పణ.రా? 9-00 గంఎలకు నిశీపూజ అనంతరము భక్తుల సౌకర్యార్థములఘు దర్శనము, కోడెమొక్కుబడి కొనసాగించబడును. తేది: 26-02-2025 బుధవారము మహాశివరాత్రి పర్వదినము రోజున భక్తులకు శ్రీస్వామి వారి లఘు దర్శనమురా? 11-00 గం?ల నుండి తె? 1-30 నిఎల వరకు పురజనులకు సర్వదర్శనం.తె?గంఎ 01-30 ని?ల నుండి తె? 2-30 నిఎల వరకు దాతలు, స్థానిక అధికారులకు దర్శనం.తె?గం? 03-30 ని? ల నుండి తె? 3-40 గంఎల వరకు ఆలయ శుద్ధి-మంగళవాయిద్యాలు.తె?గంఎ 03-40 ని?ల నుండి తె? 4-20 ని? ల వరకు వరకు సుప్రభాతం.ఉ?గం? 04-30 ని? ల నుండి ఉ? 6-00 గం?ల వరకు ప్రాతఃకాల పూజ అనువంశిక అర్చకుల దర్శనము.సా?గంఎ 06-05 నిఎలకు శ్రీ స్వామివారి కళ్యాణమండపంలో మహాలింగార్చన.రా?గం? 11-35 ని?లకు : లింగోద్భవ కాలమందు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము నిర్వహించనున్నారు.





## బీఆర్ఎస్ పార్టీ... మీ అభ్యర్థి ఎవరు..??

# అభ్యర్థి లేని మీరు..కాంగ్రెస్‌ను ఎలా ఓడిస్తారు...

(మొదటి పేజి తరువాయి)

ఎవరికి ... ఎందుకు మమ్మల్ని ఓడగొట్టాలని ప్రశ్నించారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టింది బీఆర్ఎస్ అని..కే సీఆర్ నీ నీతి,జాతి ఏంది అని రేవంత్ ధ్వజమెత్తారు.10 ఏళ్ళ లో కేసీఆర్, 12 ఏళ్లలో మోడీ చేయలేని పని ప్రజా ప్రభుత్వం కేవలం ఒక్క సంవత్సరం లోనే చేసిందని... మేము చేసింది నిజం కాకుంటే మాకు ఓట్లు వేయకండి అని అన్నారు. ఏడాది పాలనలో 22 వేల మంది టీచర్ లకు ప్రమోషన్లు,డీ ఎస్సీ నిర్వహించి11 వేల మంది టీచర్ లకు నియామకాలు, టీచర్ల ప్రమోషన్లు బదిలీలు చేసింది తమ ప్రభుత్వమే అని అన్నారు. గత ప్రభుత్వం హయాం లో నెలాఖరులో ఉద్యోగులకు జీతాలు ఇస్తే మా ప్రభుత్వం మొదటి తేదీ నాడు జీతాలు ఇస్తున్నామని ఇవన్నీ నిజమైతేనే మాకు ఓటు వేయాలని కోరారు. అడ్వాన్స్ టెక్నాలజీ తో ఐటీఐ సెంటర్ లను మార్చి వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు పొందిన చేసామన్నారు. 140 కోట్ల జనాబా ఉన్న మన దేశం లో ఒక్క ఓలంపిక్ సాధించలేదని,మట్టి లో మాణిక్యాలను వెలికి తీసేందుకు యాంగ్ ఇండియా స్పోర్ట్స్ సెంటర్ ను సెంటర్ను ఏర్పాటుచేసి 2028లో బంగారు పథకాలు తెచ్చేలా దేశం గర్వించేలా తీర్చిదిద్దుతామని అన్నారు.ఇంజనీరింగ్ చదివిన వేల మంది విద్యార్థులు ఉద్యోగాలు లేక చిన్నా,చితక ఉద్యోగాలు చేసుకుంటున్నారు వారి కోసం యాంగ్ ఇండియా స్కిల్ సెంటర్ ద్వారా నైపుణ్యం సాధించేలా శిక్షణ ఇస్తున్నామని అన్నారు. 25 లక్షల కోట్ల రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీతో పాటు రైతు బంధు వేసిన ప్రభుత్వం మాధని ఇది నిజమైతేనే మాకు ఇటువేయాలని లేదంటే కేసీఆర్ చెప్పినట్లు వినాలని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు తాలు,తేమ పేరుతో కింటాలు కు 10 కిలోలు తరుగు పేరుతో రైతులను దోచుకున్నారని, వరికి బోనస్ ఇస్తూ ప్రోత్సహించింది తమ ప్రభుత్వం అన్నారు. బండి సంజయ్ సందట్లో సడే మీయలా అయ్యారని తెలాంగాణ రాష్ట్రానికి ఏం తీసుకొచ్చావ్ అని ప్రశ్నించారు. కేంద్రంలో పెద్ద బీసీ మోదీ, రాష్ట్రం లో చిన్న బీసీ సంజయ్ బీసీ లకు ఏం చేశారని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రధానమంత్రి చేయని సాహసం తాను చేసి బీసీల లెక్క తేల్చానని, కుల గణన లెక్కలు తప్పని నిరూపించాలని బీజేపీకి సవాల్ విసిరారు. కేంద్ర మంత్రి హోదా లో ఉండి కుల గణన పై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. కిషన్ రెడ్డి ది సావు తెలివితేటలు అని అన్నారు. అసెంబ్లీ లో అన్ని లెక్కలు తెలుస్తామని, పాలకు పాలు, నీళ్లకు నీళ్లు చేసి చూపిస్తా కిషన్ రెడ్డి అని అన్నారు. బీ సి నాయకులు సంజయ్, బండారు దత్తాత్రేయ సీటు గుంజుకున్న కిషన్ రెడ్డి కి బీసి ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. నా సీటునుపీసిసీ అధ్యక్షుడుగా తమ పార్టీ బీ సీ మహేష్ కుమార్ కి కేటాయించామన్నారు. మోదీ విష కౌగిలి లో మంద కృష్ణ చిక్కుకున్నాడని, సుప్రీం తీర్పు ఇచ్చిన వెంటనే వర్గీకరణ చేశామని అన్నారు.శాసాన మండలి ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ , బీజేపీ చీకటి ఒప్పందం చేసుకొని కాంగ్రెస్ పార్టీ ని ఓడించడానికి కుట్ర పన్నాయని, ఓటు అనే ఆయుధంతో కుట్లను చేదించాలన్నారు.బీ జే పీ ని ఓడిస్తే తెలంగాణ కు నిధులు వస్తాయని, బీ జే పీ నీ బొంద పెట్టండి అని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉట్కూరు నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ,రాష్ట్ర మంత్రులు సీతక్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మీరు విచారణ చేస్తూ... మమ్మల్ని అరెస్ట్ చేయమంటూరా?

(మొదటి పేజి తరువాయి)

ఒక ప్రకటనలో ఆయన తెలుపుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి ఖాయమనే భయం ఆయనలో స్పష్టంగా కన్పిస్తోంది. ఇంటెలిజెన్స్ సహా అన్ని సర్వే సంస్థలన్నీ బీజేపీ గెలుపు తథ్యమని తేల్చేశాయి. కాంగ్రెస్ 3వ స్థానానికి పడిపోతుందని నివేదికలివ్వడంతో దిక్కుతోచని ముఖ్యమంత్రి హడావుడిగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వచ్చి ఒకే రోజు 3 జిల్లాల్లో 3 మీటింగ్ ల్లో పాల్గొంటూ అబద్దాలాడుతూ, ఓటర్లను బ్లాక్ మెయిల్ చేసేలా మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. గెలిచినా ఓడినా ప్రభుత్వానికి ఢోకా లేదు... నాకేం ఫరఖ్ లేదని బుకాయిస్తున్నడు. అంత ధీమా ఉంటే ఎన్నికల ప్రచారానికి ఎందుకు వచ్చినట్లు? చరిత్రలో ఇంతవరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఏ ముఖ్యమంత్రి కూడా పాల్గొన్న దాఖలాల్లేవు. ఓటమి భయం పట్టుకుంది కాబట్టే ఎన్నికల్లో పాల్గొంటూ డబ్బు, అధికార బలంతో ఎలాగైనా గెలవాలని చూస్తున్నారు. దీనికితోడు ఓడిపోతే మీ సమస్యలను పరిష్కరించబోనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు అని అన్నారు.ఇయాళ రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కాంలపై మాట్లాడిన వ్యాఖ్యలు చూస్తే... ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నారా? లేక మేము ఉన్నామా? అనే అనుమానం వస్తోంది. లా అండ్ ఆర్డర్ రాష్ట్రం పరిధిలోనిది. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు స్కాంలు చేసింది రాష్ట్రంలోనే... దొచుకున్న సొమ్మంతా తెలంగాణ ప్రజలదే. విచారణ చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే. కొంత మంది నిందితులను అరెస్ట్ చేసింది ప్రభుత్వమే. లా అండ్ ఆర్డర్ మీ చేతిలో పెట్టుకుని మీరేందుకు అరెస్ట్ చేయలేదని కేంద్రాన్ని నిందించడం చూస్తుంటే నవ్వొస్తుంది. ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పోతే.... కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సహా ఆయా స్కాంల సూత్రధారులు తెలంగాణలోనే ఉన్నారు కదా? మరి వాళ్లను ఇన్నాళ్లుగా ఎందుకు అరెస్ట్ చేయలేదు? అని ప్రశ్నించారు.అన్ని ఆధారాలున్నాయని చెబుతూ రాధాకిషన్ రావుసహా కొందరు అధికారులను అరెస్ట్ చేసి 10 నెలలకుపైగా జైల్లో ఉంచిన మీరు కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయలేదు? పైకి తిడుతున్నట్లుగా ఉంటూ నటిస్తూ కేసీఆర్ కుటుంబంతో చీకటి ఒప్పందాలు చేసుకుంటూ అరెస్ట్ కాకుండా కాపాడుతూ ఆయా కేసులను నీరుగారుస్తున్నది మీరు కాదా? మీకు నిజంగా నిజాయితీ ఉంటే ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కాం, కాళేశ్వరం, కేటీఆర్ బామ్మర్ది డ్రగ్స్ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలని లేఖ రాయండి. ఆయా కేసుల్లో దోషులెవరైనా అరెస్ట్ చేసి బొక్కలో వేయించే బాధ్యత కేంద్రం తీసుకుంటది. రాష్ట్ర ప్రభుత్వం కోరకుండా న్యాయ స్థానాల ఆదేశాలు లేకుండా సీబీఐ తనంతట తాను విచారణ జరిపే అధికారం లేదని తెలిసి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి కేంద్రంపై బురద చల్లడం ఆయన దివాళాకోరుతనానికి నిదర్శనం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ ముఖ్యమంత్రి అర్ధ సత్యాలు, అబద్దాలతోనే ప్రజలను మభ్యపెడుతున్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 51 శాతం ఉందని, ఆ సంఖ్యను 46 శాతానికి ఎట్లా తగ్గిస్తారని అసెంబ్లీ సాక్షిగా నాటి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న కేటీఆర్, హరీష్ రావులే చెప్పారు. మరి ఆనాడెందుకు ముస్లిం జనాభా గురించి సీఎం నిలదీయలేదు? రాష్ట్రంలో ఉన్న ముస్లింల్లో 80 శాతం మందిని బీసీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు అమలు చేసి నిజమైన బీసీ బిడ్డల పొట్టకొడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? బరాబర్ మతపరమైన రిజర్వేషన్లను వ్యతిరేకిస్తాం. బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి బీసీ బిల్లు పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మేం తీసుకుంటాం అని అన్నారు.

## వినియోగంలోకి వచ్చిన మూత్రశాలలు...

**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయ సముదాయంలో ఎన్నో ఏండ్లుగా మూత్రశాలలు లేక వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు అవస్థలు పడుతున్నారు. సంవత్సరం క్రితం మూత్రశాలలు నిర్మించి.. ప్రారంభించి నిరుపయోగంగా వదిలేయడంతో ఆదివారం " ఒంటికి రెంటికి అవస్థలే..!! మూత్రశాలలు లేక ఇబ్బందులు.. నిర్మించీ..నిరుపయోగంగా వదిలేశారు.. మూత్రశాల తాళాలు తీసేది ఎన్నడో..? అనే "శీర్షికన" సూర్య ప్రచురించగా ఎట్టకేలకు అధికారులు స్పందించి సోమవారం రోజున మూత్రశాలల తాళాలు తీసి వినియోగం లోకి తీసుకువచ్చారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలి

**- ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



శాసనమండలి ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించాలని ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్‌లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 28 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. పోలింగ్ విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసన మండలి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఈ నెల 26వ తేదీన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి సామాగ్రి తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు, ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను చెక్ చేసుకోవాలని, 100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్‌ను గుర్తించి, జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలని, ఎడమచేతి చూపుడు వేలుకి ఇంక్ పెట్టాలని అన్నారు. పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్, పాన్ కార్డు ఆధార్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, యూడి ఐడి, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు కోసం ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మాస్టర్ ట్రైనర్లు మహేందర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ కార్మికుల ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్లలో పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి యజమానులు కార్మికులకు తగ్గించి ఇస్తున్న కూలీ వెంటనే పెంచి ఇవ్వాలని అదేవిధంగా పాలిస్టర్ కూలి ఒప్పంద గడువు ముగిసినందున యజమానులు చర్చలు జరిపి కూలి పెంచి నూతన ఒప్పందం చేయాలనే డిమాండ్లతో సోమవారం సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం భవనం ముందు కార్మికులు బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు అక్కడికి చేరుకొని కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని సోమవారం నుండే కూలీ తగ్గించకుండా ఒప్పందం ప్రకారం చెల్లిస్తామని హామీ ఇచ్చి ప్రకటించడంతో కార్మికులు ధర్నా విరమించారు. ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోడం రమణ, ముశం రమేష్ మాట్లాడుతూ సిరిసిల్లలో పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి గత 6 నెలల నుండి ఎక్కడ లేని విధంగా యజమానులు కార్మికులకు కూలి తగ్గించి ఇవ్వడం జరుగుతుందని దీనివలన ఒక్కో కార్మికుడు రోజుకు కనీసం 100 రూపాయల కూలీ నష్టపోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఒకవైపు కార్మికులకు సరియైన ఉపాధి లేకపోవడం మరోవైపు ఉన్నదానికి కూలీ తగ్గించి ఇవ్వడం మూలంగా కార్మికులు శ్రమకు తగిన వేతనాలు పొందలేక ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ తమ కుటుంబాలను పోషించుకోలేక పోతున్నారని, కార్మికుల ఇబ్బందులను గుర్తించి వారికి న్యాయం చేయాలని యూనియన్ ఆధ్వర్యంలో పలు దఫాలుగా యజమానుల సంఘానికి కూలి తగ్గించకుండా ఒప్పందం ప్రకారం ఇవ్వాలని తెలియజేసిన వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల ఈరోజు ధర్నాకు దిగినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం కూలి పెంచి ఇచ్చే విధంగా యజమానుల సంఘం చర్యలు తీసుకోవాలని కార్మికులు ఒప్పందం ప్రకారమే కూలి తీసుకోవాలని తక్కువ కూలికి ఎవరు పని చేయవద్దని ఎవరైనా యజమానులు తక్కువ కూలి ఇస్తే లేబర్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, పెద్ద ఎత్తున పవర్లూమ్ కార్మికులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనితకు ఘన సన్మానం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర మహిళా సమీక్ష సమావేశం గాంధీ భవన్‌లో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఒక లక్ష మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు చేసి తెలంగాణను మొదటి స్థానంలో నిలబెట్టినందున తెలంగాణలోని జిల్లా మహిళ అధ్యక్షురాల్లను అభినందించడం జరిగింది. అదేవిధంగా దేశంలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో జిల్లాను 10వ స్థానంలో నిలిపినందున జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కాముని వనిత-నలినీకాంత్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### బస్సు బైక్ ఢీ పదవ తరగతి విద్యార్థి మృతి

**సూర్య తంగళ్లపల్లి**



తండ్రిని వెతుక్కుంటూ వచ్చిన తనయుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన తంగళ్ళపల్లి మండలం, సారంపల్లి గ్రామం వద్ద సిద్దిపేట ప్రధాన రహదారిపై బస్సు బైక్ ఢీకొన్న ఘటనలో విద్యార్థి మృతి చెందాడు. గ్రామ ప్రజలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజులుగా నిశాంత్ తండ్రి ఇంటికి రావడం లేదని బద్దనపల్లి గ్రామంలో ఉంటున్నాడని సమాచారం మేరకు జంగ నిశాంత్ (16), తన స్నేహితుడైన జంగ బన్నీని(16) వెంటబెట్టుకొని ద్విచక్ర వాహనంపై పోతుగల్ నుండి వస్తూ అంకిరెడ్డిపల్లి మీదుగా సిద్దిపేట ప్రధాన రహదారిపై రాగానే ఆర్టీసీ బస్సు హైదరాబాద్ వెళుతుండగా బస్సు బైక్‌ను ఢీ కొట్టిందని, ఈ ఘటనలో నిశాంత్ అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. చిన్న గాయాలతో బన్నీ బయటపడ్డాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని శవ పంచమామ కోసం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

### ఎమ్మెల్యే చొరవతో రేపాక చెరువుకు అన్నపూర్ణ జలాలు

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని రేపాక గ్రామంలోని పెద్ద చెరువులోకి అన్నపూర్ణ జలాశయం నుండి జలాలను మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ చొరవతో నీటి పారదల శాఖ అధికారులు సోమ వారం వదిలినట్లు మాజీ ఎంపిటిసి కథ సుమలత మల్లేశం ప్రకటనలో తెలిపారు. గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే ఇల్లంతకుంటకు పలు కార్యక్రమాలకు హాజరుకాగా రేపాక, ఆరెపల్లె గ్రామాల రైతుల బావుల్లో భూగర్భ జలాలు అడగంటుతున్న ప్రమాదం వుందని రైతులు ఆందోళన చెందుతున్న విషయాన్ని దృష్టికి తీసుకెళ్లారు. డి 5 కేనాల్ ద్వారా నీరు చెరువులోకి పారుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డిఇలకు కృతజ్ఞతలు తెలిపారు.

### అతీక్‌కు ఆర్థిక సహాయం

## అందజేస్తున్న సహచర పూర్వ విద్యార్థులు

**- సహచర నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులు**

**సూర్య వేములవాడ**




మూడు దశాబ్దాల క్రితం 30 మంది విద్యార్థులు కలిసి చదువుకున్నారు. 1991-92 ఎస్ఎస్‌సి బ్యాచ్ సుమారు మూడు దశాబ్దాల క్రితం విడిపోయిన విద్యార్థులు వివిధ రంగాల్లో తమ జీవితాలను కొనసాగిస్తున్నారు. వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవాల సందర్భంగా వారంతా కలుసుకున్నారు. ఆనందోత్సవాలు జరుపుకునే క్రమంలో మహమ్మద్ అతీక్ అనే పూర్వ విద్యార్థి ఆర్థికంగా బలహీనంగా ఉన్నాడని సహచర పూర్వ విద్యార్థులు తెలుసుకున్నారు. వెంటనే స్పందించి 50 వేల నగదును ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన సహచర పూర్వ విద్యార్థులకు అతిక్ కృతజ్ఞతలు తెలిపారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించాలి

**- మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ రఘువర్ధన్ రెడ్డి**

**సూర్య. ఇల్లంతకుంట**



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జీ రఘువర్ధన్ రెడ్డి కోరారు. సోమవారం మండలంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి అధ్యక్షతన పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నరేందర్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిది పసుల వెంకటి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అనంతగిరి వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరేందర్ రెడ్డి, రమేష్, రజనీకాంత్, బాలిరెడ్డి, మచ్చ రాజేశం, రవి, బాబు, బెజ్జంకి శ్రీను సోషల్ మీడియా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

### అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**సూర్య ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కౌలు రైతు జెల్లా దేవయ్య (51) అప్పుల బాధతో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జెల్లా దేవయ్య గ్రామానికి సమీపంలో కొంత పొలాన్ని కౌలుకు తీసుకొని అందులో వరి పంట సాగు చేశాడు. వరి సాగుకు నీరు అందక ఎండిపోవడం చూసి అప్పుల బాధ ఎలా తీరుతాయని తెలియక మనస్థాపానికి గురి అయ్యి పురుగుల మందు తాగి మరణించాడు. మృతునికి భార్య పద్మ, కూతురు రేఖ, కొడుకు అజయ్ ఉన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 25 ఫిబ్రవరి 2025 4


## ఎమ్మెల్సీ ఓటింగ్ రోజున ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

### - ప్రైవేట్ ఉద్యోగులు, కార్మికులకు వెసులుబాటు - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఈనెల 27న జరిగే మెదక్–నిజామాబాద్–కరీంనగర్–ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యో గులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు



ఇవ్వాలని అన్నారు. ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకో వాలని కలెక్టర్ కోరారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం

### - టీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్

**సూర్య జగిత్యాల**

ఉద్యోగుల,ఉపాధ్యాయుల,పెన్షనర్ల,అధికారుల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని టీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జెనరల్ ఏలూరు శ్రీనివాస్ రావులు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీ.ఎన్.జీ ఓ.ల జిల్లా సంఘ భవన్ లో పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు. కొద్ది రోజుల ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రస్తుత ఉద్యోగుల,ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలయిన పెండింగ్ డి.ఏ.లు, పీ.ఆర్.సీ, సీ.పి.ఎస్.రద్దు, ఈహెచ్ యస్ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపుల వివిధ శాఖల సమస్యలపై చర్చలు జరిపామన్నారు. ముఖ్యమంత్రి తాము చర్చించిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని, తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని వచ్చే ఆర్థిక సంవత్సరం అంటే మరో రెండు మూడు నెలల్లో పెండింగ్ బిల్లులు లేకుండా చేస్తామని, అన్ని సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే వచ్చే ఏప్రిల్ లేదా మే మాసం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య



అతిథిగా ఎల్.బి.స్టేడియంలో భారీ సదస్సు నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. టీ.జీ.ఉద్యోగ సంఘాల జేఏసీ ఎల్లప్పుడూ ప్రభుత్వం లో భాగస్వామ్యంగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ను అభివృద్ధి పథంలో అగ్రగామిగా చేయడానికి అహర్నిశలు కృషిచేస్తామని తెలిపారు. అనంతరం టీ.ఎన్.జీ.ఓ.ల జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి,గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవి బాబు, టీ పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యలను వివరిస్తూ పరిష్కారం కోసం టీ.ఈ.ఉద్యోగ జేఏసీ రాష్ట్ర నేతలు చేస్తున్న కృషి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. టీ ఉద్యోగుల జేఏసి జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షుడు కందుకూరు రవి బాబు,పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, నాల్గవ తరగతి ఉద్యోగుల పక్షాన జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రెటరీ జెనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు, టిజిఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు సత్యనారాయణ,తదితర రాష్ట్ర నాయకులని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో టీ గెజిటెడ్ అధికారుల సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు సత్యనారాయణ, టీ.ఈ.జేఏసి. జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి,టీ.ఎన్.జీ.ఓ.కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, ఖమ్మం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, టిజిఓ జగిత్యాల జిల్లా కార్యదర్శి మామిడి రమేష్, పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,సహ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, క్లాస్ ఫోర్ సంఘం అధ్యక్షులు చంద్రయ్య, వేణు, టివిఎస్ఓ మరియు టిజిఓ నాయకులు జిల్లా, వివిధ యూనిట్ల, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యలపై అవగాహన ఉన్న అభ్యర్థి నరేందర్ రెడ్డి

**సూర్య-కోరుట్ల రూరల్**



మోహన్ రావు పేటలో ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా జువ్వాడి కృష్ణారావు యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రెటరీ సరికేల నరేష్ మాజీ కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం కొనసాగించారు.కరీంనగర్–మెదక్–నిజామాబాదు–ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అల్ఫోర్స్ అధినేత వూట్కూరు నరేందర్ రెడ్డి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు మోహనరావుపేటలో పట్టభద్రులను కలిసి ఓటర్ల ను అభ్యర్థించి ప్రచారం నిర్వహించారు. నరేందర్ రెడ్డి గెలిస్తే సంక్షేమ అభివృద్ధి పథకాలు మరియు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పన కు కృషి చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రెటరీ సరికెల్ల నరేష్, మాజీ ఎంపీటీసీ కారుకూరి నర్సయ్య, ఆర్మూరి గంగాధర్, సందిరెడ్డి అనంత రెడ్డి, నాగులపెల్లి జై రెడ్డి,పత్తిపాక రాజు, సంద మహేష్,బొడ్డు మల్లేశం,జాగర్ల మహేష్, జాగర్ల రెడ్డి, శనిగరపు రాజయ్య,పూదరి నర్సయ్య,గుండవేణి రాజలింగం,శనిగరపు వినోద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ ఈ డి బల్బ్ లతయారీలో మెలకువలు

**సూర్య-కోరుట్ల**




జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగాపట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ఇన్నోవేటర్ సెన్సర్ బి మల్లేశం ఆధ్వర్యంలో ఎల్ ఈ డి బల్బ్ల తయారీ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి ఎచ్ కృష్ణ మోహన్ రావు తెలిపారు. మేకిన్ ఇండియా ఒకల్ ఫర్ లోకల్ భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు విద్యార్థులకి స్వయం ఉపాధిలో సాంకేతికత పరిజ్ఞానం జోడించలనే సంకల్పం తో ఎల్ ఈ బల్బ్ కి అవసరం అయిన డ్రైవర్ ఏ సి రెసిస్టార్ రెక్టిఫైర్ ఐ సి ఎల్ ఈ డి లైట్స్ జోడించి ఇంట్లో వాడుకునే బల్బ్ల తయారి చేయడం నేర్పించారు. దాదాపు వంద బల్బ్లు తయారు చేశారు. ఈ కార్య క్రమం వీక్షించేందుకు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయురాలు సరినేని అరుణ విద్యార్థులకి పది వేల విలువ కలిగిన డిక్షనరి లను పంపిణీ చేశారు. విద్యార్థులకి డిక్షనరి పుస్తకాలను పంపిణీ చేసిన అరుణ మేడమ్కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో సైన్స్ ఉపాధ్యాయులు చౌల లక్ష్మీ నారాయణ ఉపాధ్యాయ బృందం చాంద. నాగ రాజు, బి గంగ మోహన్,లక్ష్మీ రావూలు తదితరులు ఉన్నారు.

## యూరియా కోసం ఎండలో రైతుల నిరీక్షణ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో యూరియా కొరతతో ప్యాక్స్ల ఎదుట రైతులు బారులు తీరారు. జిల్లా కేంద్రంలోని బీటు సమీపంలో ప్యాక్స్ కేంద్రం ఎదుట సోమవారం ఉదయం ఆరు గంటల నుండి క్యూలో రైతులు వేచి చూశారు. తీవ్రమైన ఎండలో గంటల తరబడి క్యూ లైన్లో నిలబడే ఓపిక లేక పాస్ బుక్కులు, ఆధార్ కార్డులు లైన్లో పెట్టారు. గతంలో ఎకరానికి రెండు యూరియా బస్తాలు ఇచ్చారని, ఇప్పుడు ఒకటే బస్తా ఇస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు డిమాండ్ చేశారు.

## నేడు హిమ్మత్ రావు పేటలో శివ కళ్యాణం

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావు పేట గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం పండెండు గంటలకు వేద పండితులు గ్రామ ప్రజల ఆద్వర్యంలో శివ కళ్యాణ మహోత్సవం జరుగుతుంది.హిమ్మత్ రావు పేట గ్రామంలోని శివాలయానికి ప్రత్యేకత ఉంది ప్రతి సంవత్సరం జరిగే శివరాత్రి, శివ కళ్యాణ మహోత్సవాలకు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కలిసి కట్టుగా ఉండి కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీనికి గ్రామంలోని ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందజేస్తున్నారు. నేడు జరిగే శివ కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని హిమ్మత్ రావు పేట గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

**సూర్య సారంగాపూర్**



ఈనెల 27న జరిగే కరీం నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్ద తుగా సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరీష్, కాంగ్రెస్ నాయకులు ఎం.డి. ఇబ్రహీం, బేర మహేష్, తిరుపతి రెడ్డి, భాస మల్లయ్య, ఆశాడి రాజన్న పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా జీవన్ రెడ్డి ప్రచారం

**సూర్య జగిత్యాల అర్బన్**



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కోర్టులో న్యాయవాదులను కలిసి పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా నేను మీతో ఓక న్యాయవాదిగా మీ దగ్గరికి వచ్చాను, 2019 ఎమ్మెల్సీ ఎన్నికలలో న్యాయవాదులు అందరు మీ అభ్యర్థిగా భావించి నా గెలుపుకు తోడుపడ్డారు అన్నారు. ఎమ్మెల్సీ గెలుపొందాక కోర్టు భవనంలో పలు మరమ్మతుల కొరకు మీ కోరికమేరకు నిధులు కేటాయించాను కోర్టుపై అంతస్తు నిర్మాణం నా బాధ్యత సీఎం దృష్టికి తీసుకెళ్లి నూతన బడ్జెట్ లో నిధులు సమకూర్చేలా బాధ్యత తీసుకుంటా అన్నారు. నాకు అవకాశం కల్పించినట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విద్యావేత్త నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 25 ఫిబ్రవరి 2025 5


# భూములు ఇవ్వలేము ఎంజాయ్మెంట్ సర్వేను అడ్డుకున్న రైతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి ఖిల్లా మేడిపల్లి శివారులోని భూములను ఇండస్ట్రియల్ పార్క్ ఇవ్వలేమని రైతులు తేల్చి చెప్పారు. తమ జీవనోపాధి అయిన భూములను ప్రభుత్వం గుంజుకుంటే మేము ఎలా బతికేదని వారు నిరసన వ్యక్తం చేశారు.ఈ మేరకు రామ గిరి మండలం రత్నాపూర్ గ్రామ మేడిపల్లి శివా రులోని భూములను ఎంజాయ్మెంట్ సర్వే కోసం వచ్చిన రెవెన్యూ అధికారులను సోమవారం రత్నాపూర్ గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం మేడిపల్లి శివారులోని భూములను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడానికి నోటీసులు విడుదల చేసిన విషయం విధితమే. దీని విషయంపై పెద్దపల్లి



జిల్లా కలెక్టర్ గారు ఇచ్చిన ఆదేశాల మేరకు సోమవారం ఫీల్డ్ మీదికి వచ్చిన రెవెన్యూ అధికారులైన ఆర్.ఐ లు కే.మహేష్, గద్దం రవిశంకర్ లను గ్రామ రైతులందరూ కలిసి అడ్డుకున్నారు. ఈ సర్వే చేసేందుకు రైతులం దరూ నిరాకరించారు. ఈ భూములను ఇచ్చే ప్రసక్తే లేదని అధికారులతో తన గోడు వెళ్లబుచ్చుకున్నారు. దీంతో అక్కడికి వచ్చిన అధికారులు తమ పై అధికారులతో ఈ విషయంపై చర్చించి అధికారుల సూచన మేరకు అక్కడి నుండి వెళ్లిపోవడం జరిగింది. అనంతరం రైతులందరూ కలిసి పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్దకు వెళ్లి అసిస్టెంట్ కలెక్టర్ వేణుకు వినతి పత్రం ఇచ్చి మంథని ఆర్డీఓ కాసబోయిన సురేష్ ను కలిసి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కొండు లక్ష్మణ్,మండల శంకర్, భద్రపు కృష్ణమూర్తి, భద్రపు శ్రీనివాస్, బర్ల వెంకన్న, కొప్పూరి సురేష్, గేల్లు కృష్ణ, మండల శ్రీనివాస్, జక్కుల శివకుమార్, జక్కుల సది,తోట్ల రాయమల్లు, దాసరి నరేష్, ఎరుకలి బక్కయ్య, కొప్పుల కృష్ణకర్, మేడగొండ మహేష్, మధుకర్,బెజ్జల రాజయ్య, కండె గట్టయ్య, శ్రీనివాస్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి

## - ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ అలజపూర్ శ్రీనివాస్

**సూర్య, మంథని**



ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలను భారీ మెజారిటీ తో గ్గెలిపించాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ అలజపూర్ శ్రీనివాస్, బీజేపీ మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి లు కోరారు. సోమవారం మంథని బీజేపీ కార్యా లయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధం కోసం మంథని అసెంబ్లీ నియోజకవర్గంలోని మండలాల వారీగా సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత బిజెపి కార్యకర్తలపై ఉందని వారు పేర్కొన్నారు. బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల లాగా పనిచేయాలని సూచనలు ఇస్తూ, ఓటర్లందరు బిజెపి బలపరచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేం దర్, బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి నీలకంఠం పాండు, అసెంబ్లీ కన్వీనర్ మచ్చగిరి రాము, మంథని టౌన్ అధ్యక్షులు, మండల అధ్య క్షులు వీరబోయిన రాజేందర్, సబ్బని సంతోష్ నాంపల్లి రమేష్, బోగోజు శ్రీనివాస్, నారమళ్ళ కృష్ణ, సామల అశోక్, సమావేశంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టభద్రులు సై.. నరేందర్ రెడ్డికి జై..

## - వి ఎన్ ఆర్ కాల్వ శ్రీరాంపూర్ మండల కోఆర్డినేటర్ మల్లేష్ గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పట్ట భద్రులు కాంగ్రెస్ పార్టీ ఏం ఎల్ సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని గెలిపిస్తామని జై కొడుతూ సై అంటూన్నారనీ వి ఎన్ ఆర్ కాల్వ శ్రీరాంపూర్ టీం కోఆర్డినేటర్ గొపగోని మల్లేష్ గౌడ్ అన్నారు. సోమ వారం ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీం నగర్ పట్టబద్రుల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గారిని గెలిపిం చాలని ప్రచారం నిర్వహించారు. ఈ నెల 27న జరిగే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు కోసం కాం గ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు టీం సభ్యులు ఓటర్ల ఇంటిం టికి వెళ్లి ప్రచారం చేసి ఓటు వేయాలని అభ్యర్థిం చారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ లో క్రమ సంఖ్య రెండులో గల ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేరుకు ఎదురుగ వున్న ఖాళీ గా వున్న బాక్స్లో పోలింగ్ అధికారులు ఇచ్చే పెన్నుతో 1అనే సంఖ్య రాసి పట్టభద్రుల అమూల్య మైన మొదటి ప్రాధాన్యత వేసి అత్యధిక భారీ మెజా రిటీతో గెలిపించాలని కోరారు. మొట్ల పల్లి, కిష్టంపేట గ్రామాల ల్లో కాంగ్రెస్ పార్టీ టీం, వివిఎన్ఆర్ సభ్యులు నిర్వ హించిన ఇంటింటి ప్రచార కార్యక్రమం లో మల్లేష్ గౌడ్తో పాటు కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సము ద్రాల సతీష్, గ్రామశాఖ అధ్యక్షులు కడెం మహే ష్,మాజీ సర్పంచ్ కోమల మల్లమ్మ,కాంగ్రెస్ నాయకులు గాధర్ల శ్రీనివాస్, అనిల్,శ్రీనివాస్,కాంగ్రెస్ శ్రేణులు,వివిఎన్ఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగులతో మమేకమై పని చేయాలి

- నిమ్ లో శిక్షణ తరగతులను ప్రారంభం
- ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో అండర్ మేనేజర్ నుండి డిప్యూటీ మేనేజర్గా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణలో 38 మందిలో అండర్ మేనేజర్ నుండి డిప్యూటీ మేనేజర్ గా ఉత్తీర్ణత సాధించిన అధికారులు పాల్గొన్నారు. వీరికి వారం పాటు సింగరేణి సంస్థలోని వివిధ అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. క్రింది స్థాయి ఉద్యోగులతో కలిసి మెలిసి వారితో మమేకమై, ఉద్యోగుల యొక్క సాధకబా ధాకలను అడిగి తెలుసుకుని పని చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. అలాగే ఈ శిక్షణ ద్వారా ప్రతిభ, సామర్థ్యం, పని సంస్కృతులను పెంచుకుంటూ ముందుకు సాగాలని నిరంతరం నేర్చు కుంటూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఏ.రాముడు, నిమ్ డిజిఎం ఎస్డీఎం హుస్సేన్, నాగరాజు, జియాలజిస్ట్ ఫాకల్టీ, శిక్షణ తరగతుల వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఎక్లాస్ పూర్లో శీను బాబు జన్మదిన వేడుకలు

**సూర్య మంథని రూరల్**

మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో రాష్ట్ర ఐటీ దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు దుద్దిల్ల శ్రీను జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాధారపు నితీష్,ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు జంజర్ల శైలేంద్ర ఆధ్వర్యంలో ఎక్లాస్ పూర్ జడ్పీహెచ్



పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమములో ఐఎన్టీయుసి జాతీయ నాయకులు పేరవేనా లింగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ పెండ్రి చైతన్య ప్రభాకర్ రెడ్డి, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సదానందం యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సర్వేయర్ల రికార్డుల నిర్వహణ పటిష్టంగా చేయాలి

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



భూముల సర్వే సరి హద్దు రికార్డుల నిర్వ హణ పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమ వారం జిల్లాలోని సర్వేయర్లకు నూతనంగా 8 ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారు. సర్వేయర్లు పని తీరు మెరుగు పర్చుకోవాలని, వారి నాణ్యమైన పనితీరుకు దోహదపడే విధంగా నూతనంగా అందించిన 8 ల్యాప్ టాప్ లను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అ సిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, సర్వేయర్లు అనిల్, సునీల్, నరేష్, శ్రీనివాస్ కృష్ణప్రియ,రాధిక, రాజశేఖర్, చారి,రఘుపతి, సాయి చరణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గైనకాలజిస్ట్ పోస్టులకు భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఫిబ్రవరి 25న గైనకాలజిస్ట్ పోస్టులకు భర్తీ కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ జరుగుతుందని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సోమవారం తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరి షత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 2 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (గైనకాలజిస్ట్), కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఫిబ్రవరి 25న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నా రు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటాతో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్తో హాజరు కావాలని,సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు గైనకాలజిస్ట్కు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని ఇతర వివరాలకు 8499061999 నెంబర్ నందు సంప్రదించాలని తెలిపారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సుప్రీం కోర్టు తీర్పు మేరకు మాదిగలకు రిజర్వేషన్లు కల్పిం చిన రాష్ట్ర ప్రభుత్వానికి మద్ద తుగా కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలి పించాలని మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ప్రెస్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదిగల వర్గీకరణకు 9 శాతం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ మాదిగలకు మద్దతుగా ఉన్నామని తెలిపారు. మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ రావాలని మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి పరిగణంలోకి తీసుకొని చట్టపరంగా న్యాయం చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో పట్టభద్రులు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఇరుగురాల సంతోష్, అరికిల్ల లక్ష్మణ్ తదితులు పాల్గొన్నారు.

# భక్తుల కోసం దేవాలయానికి కుర్చీలు విరాళం

## - దాతలకు సన్మానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



వేములవాడ అనుబంధ దత్తత గ్రామం రాగినేడు గ్రామంలోని శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవ స్థానమునకు భక్తుల సౌకర్యా ర్థం గ్రామ ప్రజల సమక్షంలో వంద కుర్చీలను అందజేశారు. సోమవారం దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో దాతలు కొమురవెల్లి సుధాకర్, (50) బల్లు చంద్ర ప్రకాష్ గుప్తా, (25)ఎల్లంకి రాజేందర్ (25)లు భక్తుల సౌకర్యార్థమై దేవాలయాలకు కుర్చీలు అందజేశారు. కోలేటి దామోదర్ ఆధ్యాత్మికత వాతావరణంలో గుడి నిర్మాణం చేపట్టారని ఈ గుడిని సంద ర్శించడం చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులతోపాటు కోలేటి శ్రీనివాస్, కొమురవెల్లి రవి తదిత రులు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం ప్రధాన అర్చకులు దాతలకు శాలువాతో సన్మానం చేసి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

# నేటితో ప్రచారం పూర్తి

## - 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ - ఎన్నికలు పూర్తయ్యే వరకు
## - 144 సెక్షన్ అమలు - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
## - జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఈ నెల 27న జరిగే మెదక్-నిజామాబాదు-కరీంనగర్-ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో భాగంగా ఫిబ్రవరి 25 సాయంత్రం 4.00 గంటల నుండి 27 సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్‌లు, బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగు తుందన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో నిషేధ ఉత్తర్వు లను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతి నిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమా వళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచ నలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసు కోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హొటళ్లు, లాడ్జింగ్ ల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టాలని కలెక్ట ర్ సూచించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదే శాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుం దని తెలిపారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, కలెక్టర్ వెల్లడించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ రోజున ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

## - ప్రైవేట్ ఉద్యోగులు, కార్మికులకు వెసులుబాటు - ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈనెల 27న జరిగే మెదక్-నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు.గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపా ర, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకు నేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులు బాట్లు ఇవ్వాలని కోరారు.ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఏపిఏ జిఎంకు ఘన సన్మానం


**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఏపిఏ జీఎంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొలిపాక నాగేశ్వరరావును అధికారులు, ఉద్యోగులు ఘనంగా పూలమాలతో సన్మానించి శాలువాతో సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు,ఎంఆర్ సి రెడ్డి, ఏఎల్ పి ఫిట్ సెక్రటరీలు మందల కొముురయ్య, ఇప్ప గంగాధర్, ఏరియా ఇంజనీర్ యాదయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ రఘురాం, మేనేజర్ జనార్ధన్, సేఫ్టీ ఆఫీసర్ రమేష్, వెంటిలేషన్ ఆఫీసర్ కమలాకర్, ఇతర అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## సింగరేణి డిప్యూటేషన్‌పై వెళ్లిన రీజినల్ డైరెక్టర్ కు అరుదైన అవార్డు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో పర్సనల్ ఎజిఎంగా పనిచేస్తూ డిప్యూటేషన్ పై చెన్నైలోని ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) రీజినల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న జి.వి.కిరణ్ కుమార్ కు సోమవారం అరుదైన అవార్డు లభించింది. ఈఎస్ఐసీ 74వ ఫౌండేషన్ సందర్భంగా ఈయనకు బెస్ట్ పర్ఫామింగ్ అవార్డు లభించింది. ఈ మేరకు ఢిల్లీ లో కేంద్ర కార్మిక శాఖ మంత్రి ఈ అవార్డు ను అందించారు. ఈ సందర్భంగా సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు కొప్పుల వెంకటేశ్వర్లు(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), డి.సత్యనారాయణరావు(ఈఅండ్ఎం)లు జి.వి.కిరణ్ కుమార్‌ను సన్మానించారు.

## శివరాత్రి వేడుకలకు హాజరుకావాలని జీఎంలకు ఆహ్వానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో 700 సంవత్సరాల పురాతన శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో జరుగు శివరాత్రి వేడుకలకు హాజరుకావాలని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు, ఏపిఏ జిఎం కొలిపాక నాగేశ్వర్ రావు, ఆర్జీ-3 ఎస్ఓటు జిఎం గుంజపడుగు రఘుపతి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక సత్తయ్య, మాజీ ఎంపీటీసీ కొట్ట సందీప్, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, మేకల మారుతి యాదవ్, రేండ్ల కుమారస్వామి, కొత్త కమలాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో గొర్రెల కాపరుల సహకార సంఘం ఎన్నికలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రాథమిక గొర్రెల కాపరుల సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నికలు సోమవారం జరిగినట్లు ఎన్నికల అధికారి ఈ. మంజుల తెలిపారు. సంఘంలో ఏడుగురు డైరెక్టర్ల కోసం ఎన్నికలు జరగగా 15 మంది పోటి పడ్డారు. వీరిలో డైరెక్టర్లుగా బత్తుల రాజ్ కుమార్, గంద్రకోట సారయ్య, భాషబోయిన రవి, లెంకలపల్లి రవీందర్, సింగరవేణి రవి, చేపూరి కొమరమ్మ, డి. స్వరూపలు ఎన్నికైనట్లు ఆమె తెలిపారు. కాగా మంగళవారం కార్యవర్గానికి కోసం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, ప్రీత్ పాల్ సింగ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపాలిటీకి రాష్ట్రంలో మొదటి స్థానం

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో పన్నుల వసూల్లో హుజురాబాద్ మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య తెలిపారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో ఉద్యోగులు ఇప్పటివరకు 2.30 కోట్ల రూపాయల ఆస్తి పన్నులు వసూలు చేసి రాష్ట్రంలో 86.79 శాతం నమోదై మొదటి స్థానంలో నిలిచిందని ఆయన అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజలు అందరూ ఆస్తిపన్ను చెల్లిస్తే 100 శాతం పూర్తవుతే ప్రభుత్వం పట్టణాభివృద్ధి కోసం 15వ ఫైనాన్స్ పథకం నుండి నిధులు మంజూరు చేస్తుందని తద్వారా హుజురాబాద్ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## అధైర్య పడకండి అండగా ఉంటాం

**- రెడ్డి సంఘం జిల్లా నాయకులు**

**సూర్య తంగళ్లపల్లి**



జిల్లెల్ల గ్రామానికి చెందిన రైతు అబ్బాడి రాజి రెడ్డి భూ కబ్జా కేసులో అరెస్ట్ అయిన విషయం విధితమే, రాజి రెడ్డి కుటుంబాన్ని రెడ్డి సంఘం మండల అధ్యక్షులు ఎసి రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, రెడ్డి సంఘం నాయకులు పరామర్శించారు.జరిగిన విషయంపై కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధైర్య పడకండి, ఆత్మస్థైర్యం కోల్పోకండి, మీ కుటుంబానికి రెడ్డి సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని, కేసు విషయంపై సత్వర పరిష్కారం చూపి రాజిరెడ్డిని త్వరగా విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజిరెడ్డికి న్యాయం జరిగేంత వరకు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, గుండ్ల పెల్లి నరసింహారెడ్డి, బ్యాక్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సతీష్ రెడ్డి, ఘనప శివజ్యోతి, మదన్ రెడ్డి, జవహర్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని గెలిపించండి

**- కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం**

**సూర్య, బోయిన్పల్లి**



మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతుగా మండల కేంద్రంలోని పట్టభద్రుల దగ్గరికి వెళ్లి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని.ఎల్లేష్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బింరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి పులి లక్ష్మీపతి గౌడ్,మాజీ ఎంపీటీసీ సంబ లక్ష్మీరాజం, మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎనుగుల కనకయ్య, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జంగం అంజయ్య, మండల కాంగ్రెస్ నాయకులు పిట్టల రమేష్, మెరుపుల మహేష్,బోయిని పరశురాం, మైపాల్ రెడ్డి, జలంధర్, నక్క శ్రీకాంత్, మల్లేశం, శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

**సూర్య ఓదెల**



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం కనుల పండుగ జరిగింది. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కళ్యాణాన్ని తిలకించిన ఆయన మాట్లాడుతూ, మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మల్లన్న స్వామి దయతో పెద్దపల్లి ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుమన్ రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

# ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవ కాశం ఉండడంతో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.ఎండల తీవ్రత, జాగ్రత్త చర్యలపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరి గింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో నీటిని కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తీసుకోవాలని సూచిం చారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువసార్లు నీళ్లు తాగేలా చూడాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో, అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని, కేంద్రాలకు వచ్చే వారికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని అన్నారు. వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి నిమ్మరసం అందించాల్సిందిగా నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ నిలిపివేయాల్సి వస్తే ఉదయం, సాయంత్రం వేళలో మాత్రమే నిలిపివేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. వేసవిలో మొక్కలకు మల్చింగ్ చేసి సంరక్షించాలని సూచించారు.ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఎండలు తీవ్రంగా ఉన్న సమ యంలో ప్రజలు ఏమి చేయాలో ఏమి చేయ కూడదో సూచించే పోస్టర్లను జన సందోహం ఉండే ప్రాంతాల్లో అతికించాలన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ బస్సులో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కిట్ సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత కారణంగా మెడికల్ ఎమర్జెన్సీ ఏర్పడితే 108కి కాల్ చేయాలన్నారు.ప్రజలు ద్రవపదా ర్థాలు ఎక్కువగా తీసుకో వాలని, మసాలా పదార్థాలు తగ్గించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటి కప్పుడు ప్రజలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రత జాగ్రత్తలకు సంబం ధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావే శంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో భారీ దొంగతనం

## - 70 తులాల బంగారం.. 7 లక్షల నగదు చోరీ..

## - డాగ్స్ స్క్వాడ్ పరిశీలన - పోలీసులకు సవాల్ గా మారిన సంఘటన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో ఎప్పుడూ జన సంచా రం ఉండే ప్రతాప వాడలో ఆదివారం రాత్రి ప్రతాప రాఘవ రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో భారీ దొంగతనం జరిగింది. దోపిడి దొంగలు చేసిన ఈ పనికి ప్రజలు భయభ్రాంతులకు గురవు తున్నారు. ఈ భారీ దోపిడి సంఘటనలో రాఘవ రెడ్డి కుటుంబ సభ్యులపై దాడి చేసి గాయపరిచి ఇంట్లో నుండి 70 తులాల బంగారం, నగలు, 7 లక్షల రూపాయల నగదు ముగ్గురు దొంగలు దోచుకువెళ్లారు. ప్రతాప రాఘవ రెడ్డి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. రాఘవ రెడ్డి తన భార్య వినోద, కూతురు మానసలు కలిసి ఇంట్లో ఉన్నారు. ఆదివారం రాత్రి 11.30 గంటల సమయంలో కుటుంబ సభ్యులందరూ ఇంట్లోనే ఉన్న సమయంలో బయట వాటర్ ట్యాంకు నిండి పై నుండి నీరు పడుతున్న శబ్దం కావడం తో కరెంటు మోటారు ఎవరో వేసి బంద్ చేయ లేదు అనుకొని రాఘవ రెడ్డి భార్య వినోద తలుపు తీసి బయటకు వచ్చింది. అంత వరకు తలుపు వద్దనే ఉన్న ముగ్గురు ఆగంతకులు వెంటనే ఆమెపై దాడి చేసి ఇంట్లోకి ప్రవేశిం చారు. వారిపై ఆమె ప్రతిఘటించడంతో కత్తితో ఆమెను గాయపరిచారు. సహకరించకపోతే చంపివేస్తామని బెదిరించి ఆమెను చీరతో కట్టివేశారు. పక్క రూమ్‌లో ఉన్న రాఘవ రెడ్డి కూతురు మానస బయటికి రావడంతో మరొక అగంతకుడు ఆమెపై కత్తితో దాడి చేసి గొంతుపై కత్తి పెట్టి చంపివేస్తామని బెదిరించాడు. మరొక గదిలో ఉన్న రాఘవ రెడ్డి తన గది నుంచి బయ టికి వచ్చాడు. రక్తపు మడుగులో తన భార్యను చూసి ఆందోళన చెందిన రాఘవ రెడ్డి తనపై కత్తితో దాడికి వస్తున్న మరొక దొంగను ధైర్యంగా అడ్డుకున్నాడు. రాఘవ రెడ్డికి దొంగకు మధ్య పెనుగులాట జరిగింది. ఈ సంఘటనలో తనపై దాడి చేసిన కత్తిని రాఘవ రెడ్డి విరిచాడు. వెంటనే ఆ దొంగ మరొక కత్తి తీసి అతనిపై దాడి చేయగా చెయ్యికి తీవ్ర గాయం అయింది. కుటుంబ పెద్ద రాఘవ రెడ్డి తమను బెదిరిస్తున్నా డని భావించిన మిగతా దొంగలు నీ భార్యను, కూతురిని చంపివేస్తామని బెదిరించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రాఘవరెడ్డి కుటుంబ సభ్యుల ప్రాణాలను కాపాడుకోవడానికి విన్నవిం చుకున్నాడు. ముగ్గురిని కట్టివేసి బీరువాలలో ఉన్న డబ్బులు, నగలను దొంగలు దోచుకుని వెళ్లారు. దొంగలు వెళ్లిన తరువాత తమ పిల్లలకు ఫోన్లు చేసి పిలిపించుకున్నారు. రాఘవ రెడ్డి కుమారుడు ఇంటికి వచ్చి తలుపు తీసి చూడగా రక్తపు మడుగులో ఉన్న కుటుంబ సభ్యులు కనిపించడంతో చోరీ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించి, వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపించారు. హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. సోమవారం ఉదయం డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు వచ్చి దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ పోలీసులు సంఘటన జరిగిన ఇంటి నుండి దొంగలు వెళ్లే ప్రాంతంకు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





**- సంచలనం రేపిన భారీ చోరీ...!!**

హుజురాబాద్ పట్టణంలోని ప్రతాప వాడలో ఆదివారం రాత్రి జరిగిన దోపిడి ఘటన హుజురాబాద్ లో సంచలనం కలిగింది. ఈ ఘటన ప్రొఫెషనల్స్ చేసారా....? లేక లోకల్ దొంగల పని అయిఉంటుందా....? లేక స్థానికులతో కలిసి ప్రొఫెషనల్స్ చేశారా అనే చర్చ హుజురాబాద్ లో తీవ్రంగా జరుగుతుంది.

హుజురాబాద్ చరిత్రలో భారీ దొంగతనాలు విద్యానగర్ లో విష్ణుదాస్ శ్రావణ్ ఇంట్లో ఒకసారి, డాక్టర్ నాగలింగం ఇంట్లో ఒకసారి జరిగింది. మళ్లీ ఇన్నాళ్లకు ప్రతాప రాఘవరెడ్డి ఇంట్లో జరిగింది. చాలా సంవత్సరాల తర్వాత భారీ ఎత్తున దొంగలు బంగారాన్ని నగదును దోచుకెళ్లడం సంచలనం కలిగింది. ఇంత పెద్ద ఎత్తున బంగారం డబ్బు ఉన్నవాళ్లు సిసి కెమెరా లు పెట్టుకోవడం దొంగలకు కలిసి వచ్చినట్ల యింది. ఇంట్లో డబ్బు, బంగారం వారి వద్ద ఉన్నట్లు ఎవరైనా గుర్తించారా లేక రెక్కీ నిర్వహిం చారనే విషయం పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

**- పోలీసులకు సవాల్ గా దొంగతనం**



ఇటీవల కాలంలో ఇంత భారీ ఎత్తున డబ్బు, బంగారం దొంగలు దోచుకెళ్లిన సంఘటన జరగలేదు. 70 తులాల బంగారం, 7 లక్షల నగదు దొంగలు సులభంగా దోచుకెళ్లడం పోలీసులకు సవాల్ గా మారింది. పోలీసులు సైతం జరిగిన భారీ దొంగతనాన్ని టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాత్రి నుండి డాగ్ స్క్వాడ్ ను రప్పించి, ఫోరెన్సిక్ పోలీసుల సహాయంతో అన్ని రకాల పరిశీలన చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ సంఘటన హుజురాబాద్ ప్రాంతంలోనే సంచలనం రేపిందని చెప్పవచ్చు.



## ఓటు హక్కు వినియోగించుకొనున్న పట్టభద్రులు టీచర్స్

**సూర్య గంగాధర**

ఈనెల 27న నిర్వహించబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు గంగాధర మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ లో పట్టభద్రులు, టీచర్స్ ఓటర్‌లు ఓటు హక్కు వియోగించుకొనున్నట్లు మండల తహసిల్దార్ అనుపమ తెలిపారు. పట్టభద్రుల ఓటర్లు 2914 కాగా ఉపాధ్యాయ ఎమ్మెల్సి 110 ఉన్నట్లు పేర్కొన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశా లలో పనిచేస్తున్న ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోను న్నారు. మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీంగ్ స్టేషన్ ఏర్పాటు కాగా ఇందులో ఐదు పోలింగ్ బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాలుగు పోలింగ్ బూతులను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లకు వినియోగించుకోగా, టీచర్స్ ఓటర్లకు వినియోగించినట్లు పేర్కొన్నారు.

## రంజాన్ కు సౌకర్యాలు కల్పించాలని వినతి

**సూర్య, హుజురాబాద్**



త్వరలో వచ్చే రంజాన్ పండుగ కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్యకు జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెం ట్ కమిటీ అధ్యక్షులు ఎండి ముజాహిద్ హుస్సేన్ సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పట్టణంలో ఉన్న 5 మసీదుల వద్ద వీధి దీపాలు, పారిశు ద్ధ్యం, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి రఫిక్, మున్ను, హబీబ్, ఇర్ఫాన్, ఇమ్రాన్ ఖాన్, యాసిన్ ఖాన్, అరిషత్, జమీల్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన యువజన ఇంచార్జి అజయ్


**సూర్య, చొప్పదండి**



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను చొప్పదండి నియో జకవర్గం యువజన విభాగం ఇంచార్జ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ ఆదివారం కలిశారు.ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ నేటితరం యువతకు ఆనాటి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాలని తెలిపారు. కాంగ్రెస్ హామీలపై నిలదీయాలన్నారు. భవిష్యత్తు తెలంగాణ యువకులదేనని అన్నారు.గెలుపోటములు సహజమని ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రతి సమస్య పైన స్పందించాలని త్వరలోనే పార్టీకి పునర్ వైభవం వస్తుందని అధైర్య పడద్దని భరోసా ఇచ్చినట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, మాజీ ఎంఎ టిసి పిడుగు తిరుపతి,సీనియర్ నాయకులు ఉష్కమళ్ళ మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



మన్నెంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామానికి చెందిన MD సలీమ-19,500, కొలిపాక లత-9,000, మచ్చ కొమురయ్య-10,000, బీనపెల్లి శ్రీకాంత్-22,500,కొలకాని సాగర్-18,000,బీనపెల్లి లత-24,000,జక్కుల కనకయ్య-14,000 గార్లకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు మొత్తం 1,17,000 రూపాయలు అందజేయడం జరిగింది. లబ్దిదారు లు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కి మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లిసత్యనారాయణకి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్ తిమ్మాపురం మండల అధ్యక్షులు మొరపల్లి రమణారెడ్డి గడ్డం శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మన్నెంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల శ్రీనివాస్, నాయి ప్రధాన కార్య దర్శి సుధాగోని శ్రీనివాస్, నాంపల్లి ఆంజనేయులు,పొట్ట శ్రీనివాస్ యాదవ్, తాళ్లపెల్లి కిరణ్ గౌడ్,దుర్గం శ్రీనివాస్, గుంటి శ్రీనివాస్,సానగొండ సంపత్, బోయిని ఎల్లయ్య,ఎండీ జఫర్,రావుల కృష్ణ గౌడ్, గుంటి మధుకర్ ,గుంటి అయోధ్య,వేములా అనిల్, నాయకులు తదితరులు పాలుగోన్నారు.

## నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం

**సూర్య, వీణవంక**



ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంన గర్- మెదక్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని హుజు రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు సోమవారం వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పోతరవేన సతీష్ కుమార్, గిరవెన మహేందర్, బోయిని విద్యాసాగర్, గణేష్ రెడ్డి, కిషోర్ గౌడ్, మడ్డి అజయ్, రాజు, అజయ్, శ్రావణ్ పాల్గొన్నారు.

## అందరి నోటా.. అదే మాట..

# మహేందర్ అన్నకు ఎమ్మెల్సీ పక్కా..



- ఎమ్మెల్సీతో కేకే కు పదవినియోగం?
- ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీకి నోటిఫికేషన్ విడుదల
- ముఖ్యమంత్రి దృష్టిలో మహేందర్ రెడ్డి పేరు?
- గత బిఆర్ఎస్ లో మహేందర్ రెడ్డికి అన్యాయం
- ఎమ్మెల్సీ పదవితో న్యాయం జరుగుతుందన్న అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మహేందర్ అన్నకు మంచి రోజులు వచ్చాయి. ఈసారి ఎమ్మెల్సీ పదవి పక్కా. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మహేందర్ రెడ్డిని గౌరవిస్తుంది. ఇది ప్రస్తుతం సిరిసిల్లలో నడుస్తున్న చర్చ. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవులకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో సిరిసిల్ల



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి భవితవ్యం పై అందరి నోట ఇదే మాట వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినా ఇప్పటివరకు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి ఎలాంటి పదవి దక్కలేదు. అయితే ఎంతో సమర్థత గల నాయకుడు, విద్యావంతుడు, మృదుభాషి అయిన కేకే మహేందర్ రెడ్డికి సరైన పదవి ఎమ్మెల్సీ పదవేనని,అందుకే అధిష్టానం మరే పదవిని ఇప్పటివరకు కేకే మహేందర్ రెడ్డి ఇవ్వలేదన్నది ఆ పార్టీ కార్యకర్తల అభిప్రాయం. అయితే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 5 ఎమ్మెల్సీ పదవులకు ఎమ్మెల్యే కోటాలో నోటిఫికేషన్ విడుదల కావడంతో ఈసారి పక్కాగా కేకే మహేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ పదవి వరిస్తుందని అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆశిస్తున్నారు.



**- ముఖ్యమంత్రి దృష్టిలో కేకే మహేందర్ రెడ్డి పేరు**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టిలో కేకే మహేందర్ రెడ్డి పేరు ఉందని జోరుగా ప్రచారం కొనసాగుతోంది. రెండు సార్లు సిరిసిల్లలో పర్యటించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రతి ప్రసంగంలోనూ కేకే మహేందర్ రెడ్డి పేరు ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబం వల్ల కేకే మహేందర్ రెడ్డి తీవ్రంగా అన్యాయానికి గురయ్యారని ఆరోపించారు. సిరిసిల్లలో ఉద్యమ కాలం నుంచి కష్టపడ్డ కేకే మహేందర్ రెడ్డి కి అన్యాయం చేసి తన కొడుకు కేటీఆర్ కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారని మొదటినుండి రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎంతో కాలంగా పార్టీకి నిబద్ధతతో పని చేస్తున్న కేకే మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి అన్ని విధాల అర్హుడని సీఎం భావిస్తున్నట్లు సమాచారం. మరో వైపు నియోజకవర్గంలో కేటీఆర్ కంచుకోటను బద్దలు కొట్టాలంటే మహేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి భావిస్తున్న సమాచారం

**- గెలిచినా ఓడినా ప్రజలతోనే ప్రయాణం.**

గెలిచినా ఓడినా ప్రజలతోనే తన ప్రయాణం అంటూ సిరిసిల్ల రాజకీయాల్లో సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న కేకే మహేందర్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఎంతో ప్రత్యేకమైనది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కాలంలో కేసీఆర్ తో కలిసి నడిచిన మహేందర్ రెడ్డి తర్వాత ఆ పార్టీ చేతిలో వంచనకు గురై కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. నాటి నుండి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చేతిలో నాలుగు సార్లు ఓటమి చెందినప్పటికీ,ప్రజా జీవితంలో మాత్రం ప్రజలతో మమేకమయ్యారు.నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ తరఫున కృషి చేయడమే కాక పార్టీ పటిష్టతకు శ్రమ పడుతున్నారు. బిఆర్ఎస్ కు కంచుకోటగా ఉన్న సిరిసిల్ల నియోజకవర్గం నుండి సాక్షాత్తు షాడో ముఖ్యమంత్రిగా ఉన్న కేటీఆర్ పై అలుపెరుగని పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటుతున్నారు.

**- కాంగ్రెస్ పార్టీ గెలవడంతో పెరిగిన ప్రతిష్ట**

గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కేటీఆర్ చేతిలో మరోసారి ఓడినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సిరిసిల్ల నియోజకవర్గంలో కేకే మహేందర్ రెడ్డి ప్రతిష్ట పెరిగింది.నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అన్ని నిర్ణయాలలో కీలక పాత్ర పోషిస్తున్న మహేందర్ రెడ్డి ప్రజల సమస్యలను అధిష్టానం,ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో ముందుంటున్నారు. అయితే ప్రభుత్వ పరమైన పదవి లేకపోవడంతో అధికారిక కార్యక్రమాలలో పాల్గొనడానికి ఆటంకం కలుగుతోంది. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ తరఫున కీలక నేతగా ఉన్నప్పటికీ ప్రభుత్వపరమైన కార్యక్రమాల్లో పాలు పంచుకోవడానికి పదవి లేకపోవడం ఇబ్బందిగా మారింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇలాకాలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫును పెంపొందించాలంటే మహేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వక తప్పదన్నది ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ క్యాడర్లో నడుస్తున్న చర్చ. రాష్ట్రంలో అందరూ నాయకులతోపాటు సాక్షాత్తు ముఖ్యమంత్రితో సన్నిహిత సంబంధాలున్న కేకే మహేందర్ రెడ్డికి ఈసారి ఎమ్మెల్సీ పదవి పక్కా అనేది కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలలో సైతం వినిపిస్తున్న మాట.

# పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం

**- 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ - ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు**
**- బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడం నిషేధం - ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి**
**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈ నెల 27న జరిగే మెదక్ –నిజామాబాదు –కరీంనగర్ –ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి నేడొక ప్రకటన లో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25.02.2025 సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి



ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హెూటళ్లు, లాడ్జింగ్ ల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను పారదర్శకంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 36,**
**- టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు 14 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**
**- ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు పోలింగ్**
**- ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

శాసనమండలి ఎన్నికల పోలింగ్ పెద్దపల్లి జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ పై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో



పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 36 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, నిబంధ నలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. పోలింగ్ విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు.ఫిబ్రవరి 26న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి పోలింగ్ సామాగ్రి తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు, ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను చెక్ చేసుకోవాలని ,100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద డమ్మీ బ్యాలెట్ అతికించాలని, పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరా లేదా వెబ్ కాస్టింగ్ ద్వారా సర్వే లెన్స్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ ను గుర్తించి, జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలని, ఎడమచేతి చూపుడు వేలుకి ఇంక్ పెట్టాలని అన్నారు. పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్ , పాన్ కార్డు ఆధార్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, యూడి ఐడి, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు కోసం ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో అదనపు కలెక్టర్ డి.వేణు, ఏ ఆర్ ఓ లు గంగయ్య, సురేష్ , తాహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

## - జిల్లా కలెక్టర్‌ను కోరిన తెలంగాణ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి గా ఉండే మీడియాను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, కనీస సమస్యలను పరిష్కరించకు ండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తు న్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టీడ బ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా నాయ కులు ఆరోపి ంచారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమ వారం రాష్ట్ర వ్యాప్త ఆందోళన లో బాగంగా జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాల న్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలని, జర్నలి స్టులకు అనుకూ లంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలన్నారు. జర్నలిస్తుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రయివేటు, కార్పొ రేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసు కోవాలని డిమాండ్ చేశారు. కొత్త అక్రిడి టేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని,ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టు లందరికీ కొత్త కార్డులి వ్వాలన్నారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరి గా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమ లుచేయాలని ప్రభుత్వం ను కోరారు. రాష్ట్రం లో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ఇందు కోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలన్నారు.మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని,అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలన్నారు. జర్నలి స్టుల దయనీయ పరిస్థితుల ను దృష్టి లో పెట్టుకుని వెంటనే పై సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకో వాలి. ప్రభు త్వానికి సిఫారసు చేయాలని కోరారు.జిల్లా అధ్యక్షుడు నల్లాల జయపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మాకు రాజలిం గం, కోశాధికారి మేన్నేని శ్రీనివాసరావు, ఆముద లింగారెడ్డి,వేముల కృష్ణ కుమార్, ఎం.రవీందర్ రావు,రేణిగుంట శ్రీనివా స్, ఉత్తం మహేశ్, ముల్క రాజేశం, మాణిక్యం గంగాధర్,ఓల్లాల రాజశేఖర్,బొల్లం అజయ్ కుమార్, కాంతారావు, చింతలపల్లి సతీశ్, అబ్బా డి సోమేశ్వర్, జాగర్ల మనోజ్ కుమార్, కుర్మ రమేశ్,అట్లా నగేశ్, పల్లె లక్ష్మి నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం-పౌష్టికాహారం పై శిక్షణ తరగతులు

**సూర్య జగిత్యాల**




జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మహిళ గ్రామ ఐక్య సంఘాల ప్రతినిధులు, సబ్ కమిటీ సభ్యులకు ఆరోగ్యం-పౌష్టికాహారం పై ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఇట్టి శిక్షణ తరగతులకు జిల్లా సెర్ప్ ఫామ్ డిపియం సుదం. వెంకటేష్ హాజరవ్వడం జరిగింది. దైనందిన కార్యక్రమంలో రోజు వారి ఆహారపు అలవాట్లు మారడం,రెడీమేడ్ ఆహారం,కల్తీ ఆహారపు అలవాట్ల వలన ఎక్కువగా అనారోగ్యం పాలవడం, తద్వారా హస్పత్రుల చుట్టూ తిరిగి ఖర్చుల పాలవడం జరుగుతుందని,అందువల్ల ఆరోగ్యంగా ఉండాలంటే మంచి నాణ్యమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆయా కుటుంబాలు ఆనందంగా ఉంటాయని అన్నారు. గ్రామాల్లో ముఖ్యంగా మహిళలకు,వారి కుటుంబ సభ్యలకు మంచి ఆహారం పొందడం, నాణ్యమైన కూరగాయలు ఎలా వాడాలి, వాటిని ఏ విదంగా ఉపయోగించాలానే అంశాలను గ్రామ సమాఖ్య సిబ్బంది, సభ్యులు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని తెలియజేయడం జరిగింది.తర్వాత సభ్యులతో జెండర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల ఎపియం వోదెల గంగాధర్, సి.సి.లు పి.గంగారాం, బి.రవీందర్, పి.విద్యా సాగర్, జి.శ్రీనివాస్, రూరాల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు.సత్తవ్వ, అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు దేశావేని.గంగజల, కార్యదర్శి లు భారతి,జమున,కోశాధికారిలు శ్రీలత,సుమలత లతో పాటు రెండు మండలాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు,సభ్యులు, సిబ్బంది హాజరయ్యారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు రేకుర్తి కంటి హాస్పిటల్ కరీంనగర్ వారి సంయు క్త ఆధ్వర్యంలో ముత్తారం మండలం లక్కారం గ్రామంలో క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి సహకారంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 60 మంది పాల్గొనగా క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ , టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి 30 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా వారిని ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని , భవిష్యత్తులో మరిన్ని కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి సహక రించిన రేకుర్తి కంటి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు క్లబ్ అధ్యక్షులు మొలు మూరు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, క్లబ్ సభ్యులు పరంకుశం శ్రీనివాస చారి, ముత్తారం మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, విష్ణు గౌడ్, కుమారస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# లహరీకృష్ణ మహిమదిన పండుగ ఉత్సవాలు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలో లహరీకృష్ణ మహిమదిన పండుగ ఉత్సవాలు భక్తులు జరుపుకున్నారు. శ్రీమన్నారాయణ శ్రీలహరీకృష్ణ ఉపదేశాలను భక్తులు జ్ఞాపకం చేసుకొని ఉచ్చరిస్తు, ఉపదేశించిన ఉపదేశములలో ఒకే దేవుడు ఒకే దేశము సిద్ధాంతమును మానవులందరూ ఒక్కటేనని అన్నారు. మనమందరం ఆయన సృష్టి జాతి, మత, కుల, బేదములను మరచి ప్రజలందరు సోదరబావంగా జీవించాలని ప్రబోధించారు. మానవుల యొక్క జన్మ విమోచన నిమిత్తం బ్రహ్మ ఆదిలోనే యజ్ఞాన్ని నిర్వహించి మానవుల జన్మ కర్మ పాపముల నుండి విముక్తి గావించినాడని, బ్రహ్మ జ్ఞానం లహరికృష్ణ సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా విడమర్చి వివరి ంచారని అన్నారు. ఈ కలియుగంలో ఎవరైతే బ్రహ్మజ్ఞానాన్ని ధ్యానిస్తు భగవంతున్ని స్తుతిస్తారో జన్మ విమోచనం పొందగలరని లహరి కృష్ణ మాన వులందరికీ ప్రబోదించి ఉన్నారని భక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమం లో గోదావరిఖని సెంటర్ భక్తులు, ముత్తారం, కేశనపల్లి, గుర్రంపల్లి, యైటింగ్ లైన్ కాలనీ, మంచిర్యాల, సీ.సి. శ్రీరాంపూర్, నార్లాపూర్, కరీంన గర్ పలు గ్రామాలకు సంబంధించిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుని కుటుంబంకు ఆర్థిక సహాయం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి గ్రామ పంచాయతీ పారిశుధ్ద్య కార్మికుడు ఇటీవల మరణించగా సోమవారం గ్రామ పంచాయతీ తరుపున ఆయన కుటుంబం నాకు ఆర్థిక సహాయం అందించారు. ఏనుగంటి లింగయ్య అనే పారిశుద్ధ్య కార్మికుడు ఆనారోగ్యంతో వారం రోజుల క్రితం మృతి చెందాడు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి చంద్ర శేఖర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి పూజిత , మాజీ సర్పంచు మొలిగే శ్రీనివాస్ లు పరామర్శించి మృతుని భార్య స్వరూప కు రూ: 10 వేల నగదు ను అందించారు. అంతకు ముందు ఆటో బాబు తనవంతుగా 25 కిలోల బియ్యంను అందజేశారు.

# వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ అమరేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శివ పార్వతుల కళ్యాణం అత్యంత వైభ వంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంట్యాల విద్యా సాగర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కల్యాణ వేడుకలో ప్రత్యేకంగా అలంకరించిన వేదిక పై శివ పార్వతుల ఉత్సవ మూర్తులను ఆశీనులు గావించి బ్రాహ్మణుల వేద మంత్రాల మధ్య స్వామి అమ్మవార్ల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ వేడుకను కనులరా విక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. భక్తుల శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమో గింది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ బండారి గంగాధర్, మెరుగు మురళీ గౌడ్ జూపాక కుమార్, పెద్దురి భరత్, గంద్ర శ్రీకాంత్ రావు, పత్తిపాక వెంకటేష్, బండారి శంకరయ్య, వెంకటేష్, మహేష్, సంతోష్, చిలు కలయ్య, సందీప్ రెడ్డి, శివ మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సోమవారం మెట్ పల్లి మనీష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి ఉచితంగా అందజే శారు.ఈ సందర్భంగా మనీష్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుజ్జేటి రమేశ్ మాట్లాడుతూ తన కుమారుని పేరు మీద స్థాపించిన మనీష్ ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం తక్కల్లపల్లి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి నీ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతు ందని, అదేవిధంగా విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, జిల్లా రాజు ,ఉపాద్యాయులు, విద్యా ర్థులు తదితరులు ఉన్నారు.

# మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్ ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి రూరల్**




మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశా లలో టాస్క్ వారి ఆధ్వర్యంలో ప్రోగ్రా మ్మింగ్ ఎస్సేన్సీయల్ ఇన్ పైథాన్ అను అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించే వర్క్ షాప్‌ను ప్రారంభించారు. రిసోర్స్ పర్సన్ రత్న ప్రియా మాట్లాడుతూ కళాశాలలో ప్రోగ్రామ్మింగ్ ఎస్సేన్సీయల్ ఇన్ పైథాన్‌కి సంబంధించి అత్యాధునిక ప్రయోగశాలలు కల్పించబడ్డాయని సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లా డుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడం లో భాగంగా ఇటువంటి వర్క్ షాప్‌లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళా శాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పటిష్టమైన ప్రణాళికతో

# ఎమ్మెల్సీ ఎన్నికలు, మహాశివరాత్రి జాతర నిర్వహణ

**- అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య వేములవాడ**

ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ,25,26,27 తేదీల్లో జరుగు మహాశివరాత్రి జాతరకు సంబంధించి సోమవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పి లు, సి.ఐ,ఆర్.ఐ,ఎస్.ఐలతో భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఈ నెల 27 తేదీన జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు,ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని,పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండలని,ఎన్నికల సమయంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని,పోలింగ్ ప్రక్రియ సజావుగా,నిష్పక్షపాతంగా సాగేందుకు వారు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అదికారులను ఎస్పి గారు ఆదేశించారు. జిల్లా



వ్యాప్తంగా ఉపాధ్యాయ,పట్టభద్రుల పోలింగ్ కి సంబందించి 41 పోలింగ్ కేంద్రలో 23,347 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి పూర్తి అయేంత వరకు పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను పటిష్టమైన ఎస్కార్ట్ తో స్ట్రాంగ్ రూమ్ లకు తరలించవలసి ఉంటుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**- మహాశివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత**

ఈ నెల 25,26,27 తేదీల్లో జరుగు మహాశివరాత్రి జాతర సందర్భంగా పోలీస్ శాఖ తరుపున సుమారు 1500 పోలీస్ అధికారులు, సిబ్బంది తో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాల్లో బందోబస్తు లో ఉంటే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వివిధ శాఖల సమన్వయంతో సుదూర ప్రాంతాల నుండి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో రాజన్న దర్శన అయ్యేలా చూడాలన్నారు. పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉండే అధికారులు ,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నియంత్రణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి 24 గంటలు పని చేస్తా

**- విన్నూత్న రీతిలో సైకిల్ యాత్ర చేస్తూ ప్రచారం - ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పిడిశెట్టి రాజు**

**సూర్య చిగురుమామిడి**

మండలంలోని వినూతన సైకిల్ యాత్ర చేస్తూ ఒకసారి అవకాశం ఇవ్వండి 24 గంటలు మీ వెంబడి ఉండి, మీకు అందుబాటులో ఉండి మీకు సహాయ సహకారాలు అందిస్తానని మీ ఎమ్మెల్సీ స్వాతంత్ర్య అభ్యర్థి ప్రచారంలో పిడిశెట్టి రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహా రావు దివ్య ఆశీస్సులతో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆశీస్సులతో నిరుద్యోగ సమాజం కోసం అహర్నిశలు కష్టపడుతానని,పట్టభద్రుల అభ్యున్నతే ద్యేయంగా 24 గంటలు పనిచేస్తానని ఒక్క అవకాశం ఇవ్వాలని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు అన్నారు. మెదక్ -నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి వాళ్ళ ప్రతినిధిగా మండలలో అడుగుపెడితే సమస్యల,హక్కుల పట్ల పట్టభద్రుల వాణిని ప్రభుత్వానికి మరింత



సమర్థవంతంగా ప్రతి ధ్వనించవచ్చునన్న ధృడ సంకల్పంతో మీకు సేవా చేయడానికి ముందుకు వస్తున్నానని అన్నారు. విన్నూత్న రీతిలో సైకిల్ యాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించారు. తన గెలుపు రాబోయే తరంలో సమాజంలో గుణాత్మకమైన మార్పు కోసం పరివర్తన కోసం తపిస్తూ రాజకీయంలోకి రావాలనుకునే ఒక మార్గనిర్దేశకంగా మారుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైనటువంటి ఆయుధమని దానిని ఉపయోగించి భవిష్యత్ రాజకీయ మార్పు నకు సాక్షిగా నిలవాలని అందుకోసం పట్టభద్రు డు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. విధ్యను వ్యాపారమయం చేసి రాజకీయ ఉద్యోగం కోసం పాకులాడే వ్యక్తులు ఒక వైపు ఉండగా అదే విధ్య కోసం విధ్యలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడం కోసం తన ఉద్యమ జీవితాన్ని త్యాగం చేసినటువంటి వ్యక్తిని కాబట్టి విజ్ఞనులైన పట్టభద్రులు జాగ్రత్తగా అలోచించి ఓటు అనే వజ్రాయుధం ద్వారా ఒక కొత్త తరం రాజకీయానికి నాంది కావాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో శంకర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ కరీంనగర్‌లో డ్రగ్స్ నివారణ పై విద్యార్థులకు అవగాహనా సదస్సు

**సూర్య కరీంనగర్ టౌన్**




స్థానిక కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్‌లో 7,8,9, 10 వ తరగతి విద్యార్థులకు తెలంగాణ అంటీ నార్కోటిక్స్ బ్యూరో సీఐ ఎమ్. కృష్ణమూర్తి డ్రగ్స్ వ్యసనం వల్ల కలిగే భయంకరమైన దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, డ్రగ్స్ వ్యసనానికి లోనైతే భవిష్యత్తు అంధకారం. శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాదు, మానసిక ఆరోగ్యానికీ పెను ముప్పు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలసి యువతను సరైన మార్గంలో నడిపించాలి అని సూచించారు. డ్రగ్స్ వలన గుండె, కాలేయం, మూత్రపిండాలపై ప్రభావం పడటమే కాకుండా, మానసిక స్థితి దెబ్బతినిపించడంతో పాటు, కుటుంబ, సామాజిక సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉందని వివరించారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు గాను పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, తాటి రాజేశ్వర రావు, చందా సుధాకర్, శ్రీరాం మొండయ్య, కేశెట్టి మహేష్, బన్నా సుధాకర్, తదితరులు హర్షం వ్యక్తం చేశారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## అసత్య ప్రచారాలతో బిజెపి గెలుపును ఆపలేరు

**- బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి**

**సూర్య చొప్పదండి**



భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అయిన చిన్నమైల్ అంజి రెడ్డిపై దుష్ప్రచారం చేస్తూ కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తుందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. చొప్పదండి పట్టణంలోని 2,3వ వార్డ్ లో పట్టభద్రుల్ని కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే విజయమని అన్ని సర్వేలు చెప్తుంటే ఎలాగైనా ఆ గెలుపును అడ్డుకోవాలని కాంగ్రెస్ చూస్తుందని, ఇప్పటికే ప్రజా క్షేత్రంలో పట్టభద్రుల,ఉపాధ్యాయుల సమస్యల పట్ల పోరాటాలు చేసింది బిజెపియేనని గ్రహించిన మేదావులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించి గుణపాఠం చెప్పే విధంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్, మంచికట్ల మల్లేశ్, గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, జిట్ట కుమార్, అనూకారి సాయికృష్ణ, చల్ల అనూష్, గంగు సంపత్, పూదరి మధు, కోటగిరి ప్రశాంత్, శ్రీగాధ హరీష్, కొక్కుల ప్రణీత్, జాగిరి రాజేందర్, కొత్త అఖిల్, బొడిగే ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన వసతులు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**



రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మహాశివత్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి రాజరాజేశ్వర దేవస్థానంలో అన్నదాన సత్రం,రాజన్న జల ప్రసాదాన్ని పరిశీలించారు. అన్నదాన సత్రంలో వంట గది పరిశీలించారు. భక్తులను వారి యోగక్షేమాలు, అన్నం కూరలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. జల ప్రసాదం వద్ద ఓపెన్ డ్రైన్ ను పూడ్చాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో శానిటేషన్ ఎప్పటికప్పటికప్పుడు చేయాలని తెలిపారు. అనంతరం బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించారు.

## రోడ్డు ప్రమాదంలో రాగంపేట వాసి మృతి

**సూర్య చొప్పదండి**



గుర్తు తెలియని కారు ఢీకొని చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన ఒడ్నాల రమేష్ (28) అనే యువకుడు మృతి చెందాడు. ఎస్ ఐ గొల్లపల్లి అనూష తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 23న రాత్రి సుమరు 10:15 నుండి 10:30 సమయంలో చొప్పదండి పట్టణంలోని ఉడిపి హొటల్లో పని ముగించుకొని ఇంటికి వెళ్ళడానికి ఉడిపి హొటల్ ముందు నిల్చోని ఉండగా గుర్తు తెలియని కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒడ్నాల రమేష్ తలకు రక్తగాయమై అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికులు మృతుని బాబాయి ఇరుగురాల శంకరయ్యకు ఫోన్ చేసి చెప్పగా సంఘటన ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని అంబులెన్స్‌లో కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ మార్చ్యురి లో భద్రపరిచామని తెలిపారు. మృతుని బాబాయి ఇరుకుల్ల శంకరయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు గుర్తు తెలియని కారు డ్రైవర్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ ఐ తెలియజేసారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించండి

**- సిపిఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్**

**సూర్య వీణవంక**



ఈనెల 27న జరిగే శాసనమండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డిని గెలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ బిజెపిని ఓడించే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని తమ పార్టీ నిర్ణయించిందని అన్నారు. నరేందర్ రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని, బిజెపి అభ్యర్థులను ఓడించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.

## వైభవంగా నగర సంకీర్తన

**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న శివ స్వాములు, పట్టణ ప్రజలు**

**సూర్య వేములవాడ**



ప్రతి ఏటా మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని మండల అర్ధమండల దీక్షల స్వీకరించి ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో ఆ పరమశివుని పూజించే శివ స్వాములు ఈరోజు వేములవాడ పట్టణ పురవీధుల గుండా స్వామివారి విగ్రహాన్ని ఊరేగిస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. శివదీక్ష స్వీకరిస్తే వారికి ఎటువంటి కష్టమైనా నష్టమైన ఆ స్వామివారి దరి చేరకుండా చేయడం దీనికి నిదర్శనంగా భావిస్తూ వేములవాడ పట్టణంలోని శివదీక్షా సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక భీమేశ్వరాలయం నుండి మొదలుకొని రాజన్న ఆలయ మెయిన్ రోడ్డు గుండా నగర్ మీదుగా తిరిగి నటరాజు స్వామి విగ్రహం వరకు ఏర్పాటు చేసిన నగర సంకీర్తన ఎంతో వైభవంగా కనుల పండుగ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న శివ స్వాములకు పట్టణ ప్రముఖులకు అలాగే భక్తులకు ఆ స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ట్రస్ట్ కమిటీ వారు ఆ స్వామి వారిని వేడుకున్నారు.

# క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా) లో కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలో అవగాహన

- 11 రకాల కీలక ఖనిజాల ఉత్పత్తికి పరస్పర సహకారం - తెలంగాణ-క్వీన్స్ ల్యాండ్‌ల సంయుక్త మైనింగ్ కు నోడల్ ఏజెన్సీగా సింగరేణి
- సింగరేణిలో అధికోత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికత, శిక్షణలో క్వీన్స్ లాండ్ సహకారం
- క్వీన్స్ ల్యాండ్ రాష్ట్ర ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు
- కీలక ఖనిజాలు, మైనింగ్ రంగంలో తెలంగాణకు పూర్తి సహకారం - క్వీన్స్ లాండ్ మంత్రి రోస్ బేట్స్

**సూర్య, సెంటినరీ కాలనీ**




భారతదేశంలో కీలక ఖనిజాల మైనింగ్ లో తెలంగాణ రాష్ట్రం ప్రధాన భూమిక పోషించనుందని, ఈ నేపథ్యంలో క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా) ప్రభుత్వంతో కీలక ఖనిజాల టెక్నాలజీ, మైనింగ్ రంగంలో పరస్పర సహకారం, భాగస్వామ్యానికి ముందడుగు వేయడం గొప్ప శుభ పరిణామమని, ఇది తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిపోనున్నదని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి క్వీన్స్ లాండ్ బృందానికి తన అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం నాడు క్వీన్స్ ల్యాండ్ (ఆస్ట్రేలియా) రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి రోస్ బేట్స్, మరియు ఆ రాష్ట్ర అధికారుల బృందంతో నిర్వహించిన కీలక ఖనిజాల ఉత్పత్తి, వ్యాపార విస్తరణ అవకాశాల సమావేశంలో ఆయన మాటాడారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశం లో విద్యుత్ వాహనాలు సోలార్ విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ లకు విపరీతమైన డిమా ండ్ ఉన్న నేపథ్యంలో ఈ రంగానికి అవసరమైన వనడియం, కోబాల్ట్, ఇండియం, క్రోమియం, టైటానియం వంటి 11 రకాల కీలక ఖనిజాలు ఎంతో అవసరమై ఉన్నాయని, ఇప్పటి వరకు ఈ కీలక ఖనిజాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. అయితే ఈ ఖనిజాల లభ్యత క్వీన్స్ లాండ్ లో అధికంగా ఉన్నందున వీటి ఉత్పత్తి, విక్రయానికి పరస్పర లబ్ధి చేకూరే వ్యాపార ఒప్పందంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం 2029-30 నాటికి 20,000 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యాన్ని సాధించడం ద్వారా దేశానికే ఆదర్శప్రాయంగా నిలవాలని ప్రణాళికలు అమలు జరుపుతోందని, ఈ విషయంలో క్వీన్ లాండ్స్ సహకారం తీసుకునే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం మరియు క్వీన్స్ ల్యాండ్ మధ్య సంయుక్త మైనింగ్ మరియు మినరల్ వ్యాపారానికి సింగరేణి సంస్థ ఒక నోడల్ ఏజెన్సీగా నియమిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే క్వీన్స్ లాండ్స్ తో రక్షణకు సంబంధించి సిమ్టార్స్ తో, మైనింగ్ మరియు టెక్నాలజీకి సంబంధించి సి.ఎస్.ఐ. ఆర్.ఓ. తదితర సంస్థలతో ఒప్పందాలు చేసుకుని సేవలు పొందుతుందని, ఇప్పుడు క్వీన్స్ ల్యాండ్ మంత్రి సమక్షంలో కీలక ఖనిజాల వెలికితీత, భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలు సాంకేతికత, రక్షణ పెంపుదలకు, వెంటిలేషన్ మెరుగుదల, ఎక్కువ లోతులో ఉన్న బొగ్గు నిల్వల తవ్వకానికి సంబంధించి ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై పరస్పర అవగాహనతో వ్యాపార ఒప్పందం కోసం ముందుకు పోతుందన్నారు. త్వరలోనే పై అంశాలపై అధ్యయనం మరియు అవగాహన కోసం సింగరేణి నుంచి బృందాన్ని క్వీన్స్ లాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో క్వీన్స్ ల్యాండ్ ఆర్థిక వాణిజ్య శిక్షణ మరియు ఉపాధి శాఖ మంత్రి రోస్ బేట్స్ మాట్లాడుతూ మైనింగ్ రంగంలో అపా రమైన అనుభవం ఉన్న సింగరేణితో ఇప్ప టికీ తమతో గల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇక్కడికి రావడం జరిగిం దన్నారు. కీలక ఖనిజాలైన కోబాల్ట్, టైటానియం, గ్రాఫైట్, క్రోమియం, టంగ్ స్టన్, యాంటీ మోనీ, రీనియం, ఇండియంతో పాటు రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక ఖనిజాలను తమతో కలిసి ఉత్పత్తి చేయడానికి ఉమ్మడి భాగస్వామ్యం పై ప్రాథమి కంగా అవగాహనకు వచ్చామన్నారు. సౌర విద్యుత్, పవన విద్యుత్ రంగాల్లో తమ తరపున పూర్తిగా సహకరిస్తామన్నారు. తెలంగాణ-క్వీన్స్ లాండ్ రాష్ట్ర తమ మైనింగ్ మరియు మినరల్ వనరుల సద్వినియోగ వ్యాపారాలకు నోడల్ అధికారులను నియమిస్తామని రోస్ బేట్స్ తెలిపారు. మార్చి నెలలో క్వీన్స్ లాండ్ లో పెద్ద ఎత్తున నిర్వహించే వ్యాపార సదస్సుకు రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం పలికారు. ఈ సమావేశానికి సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం స్వాగతం పలుకుతూ సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలు అవకాశాలు అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆస్ట్రేలియా మంత్రి రోస్ బేట్స్ తో పాటు క్వీన్స్ లాండ్ ప్రభుత్వ చీఫ్ ఆఫ్ స్టాఫ్ మైఖేల్ నెగెర విచ్, వాణిజ్య పెట్టుబడుల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జస్టిన్ మెక్ గోవాన్, సౌత్ ఏషియా పెట్టుబడుల సీనియర్ కమిషనర్ అభినవ్ భాటియా, సౌత్ ఏషియా సీనియర్ డైరెక్టర్ మునిష్ కౌశల్, సింగరేణి సంస్థ నుంచి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి .సూర్య నారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ & జీఎం (కో-ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ (సి. పి) ఐత మనోహర్, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో ఘనంగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు జన్మదిన వేడుకలను సోమవారం నిర్వహించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరు డైన శ్రీనుబాబు శ్రీపాద ట్రస్ట్ ద్వారా అనేక సేవలను అందిస్తున్నారు. సెంటినరీ కాలనీలోని కోదండ రామాలయంలో పూజలు నిర్వహించి అర్చన చేశారు. శ్రీపాద భవన్ లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం నాగేపల్లి మరియు బేగంపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేశారు. కేకు కట్ చేసి పంపిణీ చేశారు. బేగంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. బేగంపేటలోని శివాలయంలో ఘనంగా శ్రీను బాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆర్జీ-3 నర్సరీ లో ఉడుత శంకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రోడ్డ బాపు, డివిజన్ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, తోట చంద్రయ్య, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోశం, వనం రాంచందర్ రావు, కాటం సత్యం, దాసరి శివ, బుద్దార్తి బుచ్చయ్య, ఉడుత శంకర్, కొలిపాక సారయ్య, రామ్మూర్తి, కొండు అంజన్న, సిద్ధం రాంనారాయణ, కల్వల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**సూర్య ముత్తారం**



ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు యూత్ నాయకుడు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమైన దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను ఘనంగా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటి సభ్యులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ముత్తారం పిఎసిసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బియ్యాని శివకుమార్, తూటి రఫీ, లక్కం ప్రభాకర్, దాసరి చంద్రమౌళి, గోవిందుల ఆనంద్, తాళ్లపల్లి కుమార్, సింగనవేన సమ్మయ్య, తాట పాముల శంకర్, మల్యాల రాజయ్య, తీగల సత్యనారాయణ, తోడేటి శశి కుమార్, ఆకోజ్ అశోక్, యూత్ నాయకులు అనుము ప్రశాంత్, అనంతల రజనీకాంత్, సాదా స్వామి, బర్ల రాజు, అనవేన తిరుపతి, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం డీ కొని వ్యక్తి మృతి

- వాహనాన్ని వెంబడించి పట్టుకున్న గ్రామస్తులు

**సూర్య జగిత్యాల**



నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. సోమవారం జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ బైపాస్ రోడ్డుపై అదే గ్రామానికి చెందిన అత్తిని గంగాధర్ ను బొలెరో పికప్ వాహనం ఢీ కొట్టి వెళ్ళిపోయింది. తీవ్రంగా గాయపడిన గంగాధర్‌ను స్థానికులు చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీసీ కెమెరా ద్వారా గుర్తించిన స్థానికులు మోతే శివారులో వెంబడించి పట్టుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జగిత్యాలలో 8 తులాల బంగారం చోరీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని టవర్ సమీపంలో గల పద్మ నగర్ లో సోమవారం తెల్లవారుజామున ఓ ఇంట్లో చోరీ జరిగింది. గుండేటి రాజ శేఖర్ మేడపై నిద్రించి తెల్లవా రు జామున కిందికి వచ్చి చూసే సరికి ఇంట్లో చోరీ జరిగినట్టు గుర్తించారు. దుండగులు ఇంట్లో చొరబడి 8 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. సంఘటనా స్థలాన్ని పట్టణ పోలీసులు పరిశీలించి బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపట్టారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 4 రోజుల జైలు శిక్ష

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రాహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ:11.02.2025 రోజున మేడిపల్లి క్రాసింగ్ వద్ద ఇబ్రహింపట్నం పోలీస్ వారు వాహనాలు తనిఖీ చేస్తుండగా మద్యం మత్తులో వాహనం నడిపిన ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన వ్యక్తిని ఈ రోజున తేదీ:24.02.2025 రోజున న్యాయ మూర్తి నారం అరుణ్ కుమార్, మెట్పల్లి ప్రథమ శ్రేణి న్యాయస్థానం ముందు హాజరుపర్చగా అతను ఇప్పటికే ఒకసారి ఆ వ్యక్తికి జరిమానా విదించగా మరల మద్యం సేవించి దొరకడం వలన కోర్టు అతనికి 4 రోజుల న్యాయ రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా ఇబ్రాహీంపట్నం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ మండల ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని. ప్రజల ఆరోగ్యాన్ని మరియు రక్షణను దృష్టిలో ఉంచుకుని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకుండా ఉండాలని హెచ్చరించారు.

## మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షా యంత్రాన్ని ప్రారంభించిన జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా వకీల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణ లో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రేమేడియేషన్ ప్లాన్ క్రింద 8 ఇంక్లైన్ కాలనీ సెక్టార్-3 డిస్పెన్సరీ నందు హెచ్ బిఏ1సి మధుమేహ వ్యాది నిర్ధారణ పరీక్షా యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షా యంత్రాన్ని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ప్రారంభించారు. ఈ యంత్రం ద్వారా మధుమేహ వ్యాది గ్రస్తులకు వ్యాధి నిర్ధారణ కచ్చితమైన, సమయా భావం లేకుండా ఫలితాలను అందించడం జరుగుతుందని మెడికల్ సూపరింటెం డెంట్ డా.మహిపాల్ తెలిపారు. ఈ యంత్రం ద్వారా ఉద్యోగుల మధు మేహ వ్యాధి ప్రతి మూడు నెలలకు ఒక సారి పరీక్షకు హాజరు కావడం వలన వ్యాధి యొక్క హెచ్చు తగ్గులు మానిటరింగ్ చేసుకోవడం జరుగు తుందని, అలాగే మధుమేహ వ్యాధి నిర్ధారణ యంత్రం ద్వారా పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసు కునే విధంగా మెడికల్ క్యాంప్‌లలో ఉపయో గించడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఈ కార్య క్రమం లో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రట జిగురు రవీందర్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ నర్సింహులు, వకీల్ పల్లి ఎస్ఓటు జీఎం ఏం. రాము డు, వకీల్ పల్లి గని అఫిషియే టింగ్ ఏజెంట్ సంతోష్ కుమార్, మెడి కల్ సూపరింటెండెంట్ డా.మహి పాల్, ఐఇ డిజిఎం మురళీకృష్ణ, వకీల్ పల్లి గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహ మ్మద్, పర్యావరణ అధికారులు సురేష్ బాబు, వేణు, సీనియర్ ఎస్టేట్స్ అధి కారి సునీత, వైద్యులు డా.చం ద్ర శేఖర్, డా.వెంకటేశ్వర్లు, ప్యారా మెడికల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**- పీఓలు, ఏపీఓ లు పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి. - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి: 03**

మెదక్ -నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలసి మెదక్ -నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను అవగాహన చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల



సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ఆర్డీవోలు మధు సూదన్, జివాకర్ రెడ్డి , శ్రీనివాస్, ట్రైనింగ్ నోడల్ అధికారి సూపరిండెంట్ ఎన్నికల శిక్షకులు,పిఓలు ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ మేనిఫెస్టో బుక్లెట్ ను ముఖ్యమంత్రికి అందించిన వెలిచాల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం వెలిచాల రాజేందర్ రావు రూపొందించిన గ్రాడ్యుయేట్ మేనిఫెస్టోలో మంచి విజన్ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్లో సోమవారం సాయంత్రం పట్టభద్రుల సంకల్ప సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాను స్వయంగా రూపొందించిన గ్రాడ్యుయేట్ మేనిఫెస్టో బుక్ లెట్ ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా మేనిఫెస్టో బుక్ లెట్ ను ముఖ్యమంత్రి ఆసక్తిగా చదివారు. ఈ సందర్భంగా మేనిఫెస్టో చాలా బాగుంది.. మంచి విజన్ తో రూపొందించారు.. పట్టభద్రుల ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ మ్యానిఫెస్టో ఒక రోడ్డుమ్యాప్ ల ఉపయోగపడుతుందనీ వెలిచాల రాజేందర్ రావును ప్రశంసించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. రాజేందర్ రావు రాజకీయాల్లో వినూత్నమైన , నూతన ఒరవడిని సృష్టించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మేనిఫెస్టోలో రూపొందించిన అంశాలను తమ ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని రాజేందర్రావుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో రూపొందించిన ప్రతి అంశం పట్టభద్రులకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో వాటన్నింటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయం కోసం ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ తను స్వయంగా రూపొందించిన పట్టభద్రుల మేనిఫెస్టోను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చదివారని పేర్కొన్నారు. ఇందులో మంచి విజన్ ఉంది



వీటిపై అధ్యయనం చేసి అమలు చేసే విషయం పరిశీలిస్తామని పేర్కొన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి తన మేనిఫెస్టోను గుర్తించి అభినందించడం గర్వంగా ఉందని రాజేందర్ రావు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపులో తన పాత్ర ప్రముఖంగా ఉండేందుకే మేనిఫెస్టోను రూపొందించానని తెలిపారు. ఈ మేనిఫెస్టో కాపీని ప్రతి పట్టభద్రుడికి అందించేలా ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో రూపొందించిన అంశాలపై పట్టబద్రులు ఆసక్తి చూపిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలనే ఆలోచనలో పట్టభద్రులు ఉన్నారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి సీతక్క, ఎమ్మెల్యేలు నాయకులందరికీ మేనిఫెస్టో కాపీలను అందజేశానని రాజేందర్రావు తెలిపారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్దులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**- ఎన్నికల ప్రచారంలో బిజెపి నేతలు**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్, మహాత్మా నగర్, తిమ్మాపూర్ ప్రాంతాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర లు సోమవారం రోజున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పట్టభద్రులు, టీచర్స్ లను కలిసి బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి సమస్యలనుగాలికి వదిలేసిందన్నారు. అందుకేనిరుద్యోగ పట్టభద్రులు , టీచర్స్ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తగిన గుణపాఠం చెప్పారని , అభయంతోనే నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ని కొనితెచ్చుకుందన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తే పట్టభద్రుల, టీచర్స్ గొంతుకను శాసనమండలిలో వినిపించి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని



తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గడ్డం అరుణ్ , నాయకులు కొత్తూరి శ్రీనివాస్, జంగాపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యుజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా ఇంచార్జి వల్లాల జగన్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.జర్నలిస్టులందరికి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి,ఉద్యోగుల మాదిరిగా ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని, ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని,వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని అన్నారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని అన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఉచిత బస్ సదుపాయం కల్పించాలని అన్నారు.రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణి సుదర్శన్, నాయకులు ఇరుకుల్ల వీరేశం,సాబీర్ పాషా, సబ్బు సతీష్, చొప్పరి సుమన్,పూసాల రవి,జంగపల్లి సాగర్, సల్ఫాల ప్రశాంత్,శ్రీనివాస్,శోభన్,ప్రభాకర్ స్వామిలతోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# టీజిఓ రాష్ట్ర నాయకులకు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లాకు విచ్చేసినటువంటి టీజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఎంప్లాయిస్ జె ఏ సీ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు, టీజీఓల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కరీంనగర్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ,టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ,టీ జీవోల జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి శాలువా పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానం చేసినారు. ఈ సందర్భంగా జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు కరీంనగర్ ఉద్యోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తున్నామన్నారు. కరీంనగర్ జిల్లా జేఏసీ నాయకులతో అల్పాహారం చేసి దాని తదానంతరం జగిత్యాల జిల్లాకు బయలుదేరి వెళ్లారు. వీరి వెంట టీజీవోల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మరియు బుల్లెట్ శ్రీనివాస్ ఉన్నారు ఈ కార్యక్రమంలో టీజీవోల జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి తోపాటు టిఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు రామ్మోహన్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సమరసేన్ జగిత్యాల టీ జీ ఓ కార్యదర్శి మామిడి రమేష్ రోహిత్ అభినవ్ రెడ్డి లెంకల రామచంద్రారెడ్డి కొండల్ రెడ్డి కర్ణాకర్ మొదలగు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు

**- రోడ్డు మరమ్మత్తులు చేశారు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సూర్య ఎఫెక్ట్

పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలోని సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా లో బ్రిడ్జి పై రోడ్డు ను సోమవారం ఆర్ అండ్ బి అధికారులు మరమ్మత్తులు చేయించారు. ఈ నెల 21వ తేదీన "ఆర్ అండ్ బి బ్రిడ్జి నిర్మాణం...వాహనదారులకు ప్రాణ సంకటం" అనే సూర్య కథనానికి పెద్దపల్లి ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు. గుంతలను పూర్తిగా పూడ్చి వేశారు. మరో పక్క బ్రిడ్జి మీద రోడ్డును వేస్తున్నారు.

పీ.వీ.రావు, సూర్య, సెంటినరీ కాలనీ



# ప్రతి మహిళకు ఆరోగ్య, పౌష్టికాహార, పరిశుభ్రత పై గ్రామైఖ్య సంఘాల్లో అవగాహన కల్పించాలి.

## - ఎంపిడిఓ. శశికళ

**సూర్య. ఇల్లంతకుంట**

గ్రామాల్లోని ప్రతి మహిళకు ఆరోగ్య, పౌష్టికాహార, పరిసరాల అవరణల్లో పరిశు భ్రతలపై గ్రామాఖ్య సంఘాల సమావేశాల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తూ, అంగన్వాడి, వైద్య సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకోని ఆరోగ్యం గా వుండాలని ఎంపిడిఓ శశికళ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆదర్శ మండల సమాఖ్య కార్యాలయంలో ఆరోగ్యం, పౌష్టికాహారం, పరిశు భ్రతలపై విఓఏలు వీఓ ఓబీలు, ఆరోగ్య కమిటీ సభ్యుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఆరోగ్యంగా వుంటేనే కుటుంబం ఆర్థికంగా ఎదిగితే కుటుంబం, గ్రామం, దేశాభివృద్ధి సాధిస్తుందని, ఆరోగ్యానికి మొదటి ప్రాధన్యత తీసుకోవాలన్నారు. వైద్యాధికారిణి జీవనజ్యోతి మాట్లాడుతూ సమతుల ఆహారమైన పిండి



పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజ లవణాలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఆరోగ్య సంరక్షణ చర్యలు అయినటువంటి ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటించడం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల కి టీకాలు సరైన సమయాల్లో ఇప్పించడం, వ్యాయామం చేయడం లాంటివి తప్పనిసరిగా పాటించాలన్నారు. మహిళ గర్భిణిగా నిర్ధారించిన నుండి ప్రసూతి అయ్యాక బిడ్డ వయస్సు 2 సం. రాలు వచ్చేంతవరకు అయ్యే వెయ్యి రోజుల ప్రణాళికను తప్పనిసరిగా పాటిస్తేనే భవిష్యత్తులో బిడ్డకు ఎలాంటి వ్యాధులు లేకుండా వుంటారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పుష్కలంగా లభించే తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా ప్రయత్నించాలన్నారు. ఆహార నియమాలు పాటిస్తే బీ.పి. షుగర్, క్యాన్సర్ లాంటి వ్యాధులు రాకుండా అరికట్టవచ్చన్నారు .మొబైల్ వాడకానికి ఎక్కువ బానిసలు అవుతున్నారని, వాటికి పిల్లలకు దూరంగా ఉండేలా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ సమావేశంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ చంద్రకళ, ఐకేపి ఎపిఎం వాణి శ్రీ,ఆదర్శ మండల సమైఖ్య అధ్యక్షురాలు వనజ, సీ.హెచ్. ఓ శాంత, మండల సమాఖ్య ఒబీలు కావ్య, పద్మ, ప్రమోద, సీ.సీ లు వెంకటేశం, సదయ్య, రాజేశ్వరి,విఓ లు,వీఓబి లు, వి ఓ ఏ లు,ఆరోగ్య కమిటీ సభ్యులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించండి

## - రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ అమేర్ కోరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల్లో 54 వేల ప్రభుత్వ ఉద్యోగాల ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. గత పాలకులు నిరుద్యోగులకు చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, సిరిసిల్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్కరాజశేఖర్, ప్రతాపరెడ్డి,మచ్చ శ్రీనివాస్,సుద్దాల కరుణాకర్, పెద్దూరు తిరుపతి,బండి పరశురాం,సామల గణేష్,పయ్యావుల విజయ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బహిరంగ సభకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలం కేంద్రం నుండి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి నాయకత్వం లో,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్లో బహిరంగ సభకు మండల భారీగా పట్టభద్రుల తో కలసి తరలి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# రాజన్న ఆలయ గోపురాలకు తప్పిన కళ..

## - తూతూ మంత్రంగా మెరుగులు

## - పైపైపూతలతో అంధ హీనంగా గోపురాలు..

## - నిర్వహణపై కొరవడిన అధికారుల చిత్తశుద్ధి..

**సూర్య వేములవాడ**



దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మూడు రోజుల పాటు జరిగే మహా శివరాత్రి వేడుకలకు ముస్తాబు అవుతుంది. గతం కంటే ఈసారి జరిగే మహాశివరాత్రి వేడుకలను దేవాలయ సిబ్బంది పటిష్టంగా నిర్వహించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఎంతోమంది కొంగుబంగారంగా భావించే రాజన్న క్షేత్రం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తారు కానీ దేవాలయ అధికారులు ఏర్పాటు చేయడంలో శ్రద్ధ వహించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి దీనికి ఉదాహరణగా రాజన్న ఆలయ గోపురాలను విద్యుత్ దీపాలంకరణ ను పరిశీలిస్తే రాజన్న గుడి రాజన్న గాలిగోపురాలు తూతు మంత్రంగానే మెరుగులు దిద్ది పైపై పూతలతో అంద హీనంగా గోపురాల నిర్వహణపై కోరవాడిన అధికారుల చిత్తశుద్ధి అని భక్తులు త్రీవంగా విమర్శిస్తున్నారు. ప్రతి ఒక్కరు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారిని సేవిస్తారు కానీ అధికారులు ఉన్నతాధికారుల చుట్టూ తిరగడంలోనే సమయం గడిపేస్తూ కాగితాలపైనే భక్తుల కోసం దేవాలయ నిర్వాణ కోసం అంకెల గ్యారెండీతో ప్రజలను మోసం చేస్తున్నారని పట్టణప్రజలు ఆరోపిస్తున్నారు. అనుబంధ దేవాలయంగా భక్తుల చేత విశేషంగా పూజలు అందుకుంటున్న శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని సైతం ఈసారి ఆలయ అధికారులు విద్యుత్ దీపాలంక అలంకరించడంలో అశ్రద్ధ వహిస్తున్నారని అది చూసిన భక్తులు పట్టణ ప్రజలు తీవ్రంగా అధికారుల పనితీరుపై విమర్శిస్తున్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై ప్రచారం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్ ఆదేశాను ప్రకారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి గెలుపుకు సహకరిం చాలని మన్నెంపల్లి గ్రామంలో పట్టభద్రుల ఓటర్లను ఇంటింటికి తిరిగి అభ్యర్థించడం జరిగింది. నిరుద్యోగ సమస్యల గురించి విద్యా ఉపాధి పైన మొదలగు అంశాలను మెరుగుపరచడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లోమన్నెంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి ప్రధాన కార్యదర్శి సుధాగోని శ్రీనివాస్ నాంపల్లి ఆంజనేయులు పొట్ట శ్రీనివాస్ యాదవ్ తాళ్లపెల్లి కిరణ్ గౌడ్ దుర్గం శ్రీనివాస్ గుంటి శ్రీనివాస్ సానగొండ సంపత్ బోయిని ఎల్లయ్య ఎండీ జఫర్ రావుల కృష్ణ గౌడ్ గుంటి మధుకర్ ,గుంటి అయోధ్య వేములా అనిల్ నాయకులు తదితరులు పాలుగోన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ప్రతిభ పరీక్ష...

## - విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకే ప్రతిభ పరీక్షలు..

## -ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్

**సూర్య గంభీరావుపేట**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్షను సోమవారం రోజున నిర్వహించారు. ఈ ప్రతిభ పరీక్షకు పదవ తరగతి విద్యార్థులంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఇలాంటి ప్రతిభ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని, పోటీ పరీక్షలు వచ్చే పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తామని ఈ సంవత్సరం కూడా జిల్లా వ్యాప్తంగా ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని విద్యార్థులు చదువులో రాణించాలని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీసేందుకు విద్యార్థుల భయాన్ని పోగొట్టి త్వరలో జరిగే పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఈ ప్రతిభ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ ప్రతిభ పరీక్షల్లో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు జిల్లా మండల స్థాయి బహుమతులు అందజేయడం జరుగుతుందని గుండెల్లి కళ్యాణ్ కుమార్ పేర్కొన్నారు.



# బీసీల గెలుపుతోనే సామాజిక తెలంగాణ సాధ్యం

## - బీసీలైన మల్కా కొమురయ్య ,ప్రసన్న హరికృష్ణ ,పూలే రవీందర్ ను గెలిపిద్దాం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భౌగోళిక తెలంగాణ కోసం పోరాడి సాధించుకున్నట్లు వెల్లడించిన సామాజిక వేత్త, ఉద్యమకారుడు తెలంగాణ విఠల్, సామాజిక తెలంగాణను బీసీలతోనే సాధించగలమని స్పష్టం చేశారు. సోమవారం నగరంలోని ప్రెస్ భవన్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ నిరుద్యోగుల జేఏసీ అధ్యక్షుడు డా. మహిపాల యాదవ్, బీసీ జేఏసీ జర్నలిస్ట్ సంఘం కన్వీనర్ కొత్త లక్ష్మణ్ పటేల్ తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీల జనాభా 60 శాతానికి పైగా ఉన్నప్పటికీ, రాజకీయంగా వారికి న్యాయం జరగడం లేదని విఠల్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ అభ్యర్థులను గెలిపించేందుకు పట్టభద్రులు తమ ఓటును అమ్ముకోకుండా, బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. బీసీల ఓట్లు బీసీలకే పోతే అన్ని పార్టీలు వారిని గుర్తించే పరిస్థితి ఏర్పడుతుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జనాభా లెక్కల్లో బీసీలను అవమానించిందని ఆరోపించారు. స్వయం శక్తితో ఎదిగిన మల్కా కొమురయ్య విద్యాసంస్థల నెలకొల్పి ఎన్నో సేవా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. టీచర్ ఎమ్మెల్సీ కి పోటీ చేస్తున్న మల్కా కొమురయ్యను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే ప్రసన్న హరికృష్ణ పూల రవీందర్ ను గెలిపించాలని అభ్యర్థించారు.

**అగ్రవర్ణ అభ్యర్థులు దోపిడీకి వస్తున్నారు...**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న అగ్రవర్ణ అభ్యర్థులు విద్యావంతులను మోసం చేసి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విఠల్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, మల్క కోమురయ్య, పూల రవీందర్ లాంటి బీసీ అభ్యర్థులను పట్టభద్రులు గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా డా. మహిపాల యాదవ్ మాట్లాడుతూ, 19 ఏళ్లుగా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన నేను పట్టభద్రులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాజీనామా చేసి బరిలోకి దిగాను అన్నారు. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# కేటీఆర్ ను విమర్శించే అర్హత బండి సంజయ్ కు లేదు

**సూర్య సిరిసిల్ల టౌన్**

కేటీఆర్ ను విమర్శించే అర్హత బండి సంజయ్ కి లేదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన కేసీఆర్, ఐటీ రంగాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన కేటీఆర్ లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. కేంద్ర బడ్జెట్లో కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్, కేబినెట్ మంత్రి కిషన్ రెడ్డిలు రాష్ట్రానికి చిల్లి గవ్వ తీసుకురాలేదని, జాతీయస్థాయిలో పదవుల కోసం పాకులాడమే తప్ప తెలంగాణా ప్రాంత అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు బిజెపి, కాంగ్రెస్ లకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రానికి అన్ని విధాల అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, తిరుపతి, సంపత్, నిఖిల్, లక్ష్మణ్, సంతోష్, రాజు, అక్రమ్, రాము, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

